తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
19 నవంబర్ 2025
పేజీలు : 11

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి - 7 క్వింటాల పరిమితిని పెంచాలి
- పత్తి పంటకు మద్దతుధర 8110రూపాయలు చెల్లించాలి

# పత్తి దిగుమతి సుంకం ఎత్తివేయాలి



**వనపర్తి బ్యూరో నవంబర్ 18 జనంసాక్షి**
పత్తి పంటకు మద్దతుధర 8110రూపాయలు చెల్లించాలని,స్లాట్ ద్వారా పత్తి కేవలం 7క్వింటాలు కొనుగోలు నిబంధన, పత్తి దిగుమతి సుంకం ఎత్తివేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పత్తి రైతుల అండగా పోరుబాట పట్టారు. బి.ఆర్.ఎస్ రాష్ట పార్టీ పిలుపు మేరకు పత్తి రైతులు,ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తీర్చాలని, డిమాండ్ చేస్తూ పెద్దమందడి మండలం వెల్టూరు ఎస్.ఎస్.వి కాటన్ మిల్లు దగ్గర పత్తిరైతుల తో కలసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల పత్తి పంట సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయి రోడ్లు ఎక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 4లో..



# ధర స్థిరత్వం కేంద్ర బ్యాంకు బాధ్యత

### గీతంలో ఆర్బీఐ పూర్వ గవర్నర్ డాక్టర్ దువ్వూరి

**పటాన్చేరు నవంబర్18(జనంసాక్షి)**
ధర స్థిరత్వం ప్రధానంగా కేంద్ర బ్యాంకుల బాధ్యత (మనదేశంలో ఆర్బీఐ) అని ప్రముఖ ఆర్థికవేత్త, రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ డాక్టర్ దువ్వూరి సుబ్బారావు స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాదులో ఆయన 'కేంద్ర బ్యాంకుల ఆర్థిక విధి', 'సమస్యలను పరిష్కరించడం: కేంద్ర బ్యాంకింగ్ భవిష్యత్తు' అనే రెండు అంశాలపై మంగళవారం ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ధర స్థిరత్వం కేంద్ర బ్యాంకు బాధ్యత అయినప్పటికీ, సరఫరాలో లోపాలు తలెత్తినప్పుడు పన్ను సర్దుబాట్లు లేదా సబ్సిడీలు మిగతా 2లో..

# గ్యాస్ సిలిండర్ పేలి ఆరుగురికి తీవ్ర గాయాలు



- ఇల్లు దగ్ధం
- క్షతగాత్రులను గాంధీ ఆసుపత్రికి తరలింపు
- మంటల్లో బూడిదపాలై రూ.20 లక్షల ఆస్తి నష్టం



**చేర్యాల నవంబర్ 18, (జనంసాక్షి) :** గ్యాస్ సిలిండర్ పేలి కుటుంబ సభ్యుల ఆరుగురికి తీవ్ర గాయాలై ఇల్లు దగ్ధమైన సంఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన శెట్టె భాస్కర్ టీ పెట్టేందుకు గ్యాస్ ముట్టించగా సిలిండర్ లీకై ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పేలడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఇంట్లో ఉన్న భాస్కర్ తో సహా తండ్రి అయ్యల్లం, భార్య కావ్య, కుమార్తెలు ప్రణవి, కృతిక, హర్షిని లకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా ఇల్లు దగ్ధమైంది. క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట ఏరియా ఆసుపత్రి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఇల్లుతో పాటు విలువైన వస్తువులు, సామాగ్రిలు, డబ్బులు మంటల్లో బూడిదపాలై సుమారు రూ.20 లక్షల నష్టం వాటిల్లిందని అంచనా వేస్తున్నారు. సంఘటనా స్థలానికి చేర్యాల సీఐ లక్కేపురం శ్రీను, ఎస్ఐ వేముల నవీన్ చేరుకొని ఇల్లును పరిశీలించారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు, ప్రభుత్వం స్పందించి ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకొని, చేర్యాలలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ డిమాండ్ చేశారు.

# ఏసీబీ వలలో ఎస్సై, ఏఈ

- లంచం తీసుకుంటూ చిక్కిన టేక్మాల్ ఎస్సై రాజేష్





**టేక్మాల్, నవంబర్ 18 (జనం సాక్షి)**
దొంగతనం కేసు విషయంలో 50 వేలు లంచం తీసుకుంటుండగా మెదక్ జిల్లా టెక్మాల్ ఎస్సై రాజేష్ ని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ అధికారులను చూసి పోలీస్ స్టేషన్ గోడదుకి సుమారు కిలోమీటర్ దూరం పంట పొలాల్లోకి ఎస్సై పారిపోగా ఏసీబీ అధికారులు ఛేజింగ్ చేసి పట్టుకు న్నారు. ఎస్సై ఏసీబీకి చిక్కడంతో పోలీస్ స్టేషన్ ముందు స్థానికులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

### రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ విద్యుత్ ఏఈ హర్షవర్ధన్ రెడ్డి

**వనపర్తి బ్యూరో నవంబర్ 18 జనం సాక్షి**
వనపర్తి జిల్లా పరిధిలోని గోపాల్పేట మండల విద్యుత్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న ఎన్ హర్షవర్ధన్ రెడ్డి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే విద్యుత్ ట్రాన్స్ఫారం కావాలని వెళ్లిన వారితో మిగతా 5లో..

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా

### గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ,నవంబర్ 18 (జనం సాక్షి)**
వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం గద్వాల పురపాలిక పరిధిలోని జమ్మిచేడు గ్రామం వద్ద మెప్మా ఆధ్వర్యంలో, ఎర్రవల్లి మండలం తిమ్మాపూర్ గ్రామం వద్ద ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటిదాకా రైతుల నుంచి ఎంత ధాన్యం కొనుగోలు చేశారో నిర్వాహకులను అడిగారు.తేమ శాతం,గింజల పరిమాణాన్ని కొలిచే విధానాన్ని పరిశీలించారు.ఆయా కేంద్రాల వద్ద ఆరపెట్టిన ధాన్యాన్ని చూశారు. కేంద్రానికి కేటాయించిన టార్పాలిన్లు,గన్ని సంచుల వివరాలను అడిగారు. రైతుల సాగు ధ్రువీకరణకు సంబంధించి ఆయా కేంద్రాల పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులు ఇచ్చే టోకెన్స్ పరిశీలించారు. పొలం యజమానుల చేనుల్లో పంటలు సాగుచేసిన కౌలు రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేశాక వివరాలను యాప్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. ఆయా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన రైతుల వివరాలను ట్యాబ్ లో ఆన్లైన్ ప్రొక్యూర్ మెంట్ మేనేజ్మెంట్ సిస్టం ఎప్పటికప్పుడు నమోదు చేయకపోవడం సరికాదని,ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే పరిష్కరించాలని ఆదేశించారు. రైతులకు సకాలంలో డబ్బులు చెల్లింపు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశిత మిల్లులకు ధాన్యం రవాణా ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో ఐకెపి డిపిఎం అరుణ,ఏపీఎం సలోమి, గద్వాల మండల వ్యవసాయ శాఖాధికారి ప్రతాప్ కుమార్, ఏఈఓలు ప్రవళిక,నరేష్, మెప్మా అధికారులు శ్రీకర్,వెంకటేశ్వర్లు, మహాలక్ష్మి, ఇతర సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# 6వ జాతీయ జల అవార్డులలో మహబూబ్ నగర్ జిల్లాకు అవార్డ్

**జల్ సంచయ్ జన్ భాగీదారీ 1.0 విభాగంలో జాతీయ స్థాయిలో 3 వ కేటగిరి నందు మహబూబ్ నగర్ జిల్లా మూడవ స్థానంలో నిలిచింది. కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**






**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 18 (జనం సాక్షి):** మంగళవారం న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరైన కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ చేతుల మీదుగా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,డి.ఆర్.డి.ఓ నర్సింహులు పురస్కారంలు అందుకున్నారు. 25 లక్షల నగదు బహు మతి లభించింది. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం జలశక్తి అభి యాన్ కింద చేపట్టిన జల్ సంచయ్- జల్ భాగీదారీ (జేఎస్బీ) పథకం 2024- 25 సంవత్సరం లో డీఆర్డీఓ ఆధ్వర్యం లో ఉపాధి హామీ పథకం ద్వారా జల సంరక్షణ పనులు చేపట్టారు. జల సంరక్షణ కోసం చేపట్టిన ఈ పనుల్లో అత్యధి కంగా పనులు చేసినందుకు గాను మహ బూబ్ నగర్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ప్రకటిం చింది. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ పథకం కింద జిల్లాలోని 16 మండలాల పరిధిలో 19,439 పనులు చేపట్టారు. ఇం దులో గృహాల్లో మ్యాజిక్ ఇంకుడు గుం తలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, పత్తి చేలలో కుంటలు, ఎంఐ ట్యాంకులు, చెరు వుల పూడికతీత, ఊట కుంటలు, చెక్ డ్యాంలు, గుట్టల వద్ద కందకాలు, వరద కట్టలు, బోర్వెల్ రీచార్జి, స్ట్రక్చర్లు, రూఫ్ వాటర్ ఇంకుడు గుంతలను నిర్మించి నీటి సం రక్షణ చేయడం ద్వారా భూగర్భ జలాలు పెంపునకు చర్యలు చేపట్టింది. ఆయా వివరాలను జిల్లా గ్రామీణాభి వృద్ధి సంస్థ ఎప్పటికప్పుడు జల్ సంచయ్- జల్ భాగీదారి పోర్టల్లో నమోదు చేసి అవార్డు వచ్చేం దుకు దోహదపడింది.జిల్లాకు జల సంచాయ్ జన్ భాగీ దారీ పురస్కారం లభించడం పట్ల కలెక్టర్ విజయేందిర బోయి హర్షం వ్యక్తం చేశారు.ప్రజా ప్రతినిధులు,అధికారులు,క్షేత్ర స్థాయి సిబ్బంది సమిష్టి కృషితో,విలువైన ప్రజల భాగస్వామ్యంతో ఈ పురస్కారం లభించిందని అన్నారు జిల్లాకు పురస్కారం రావడానికి కృషిచేసిన అధికారులు, ప్రజలు సహకారం, అందించిన ప్రజా ప్రతినిధుల కు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాకు పురస్కా రం లభించడం పట్ల స్థానిక సంస్థల,అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ప్రజా ప్రతినిధులు శు భాంక్షలు తెలిపారు.



## మాదక ద్రవ్యాల నిరోధం పై సామూహిక ప్రతిజ్ఞ



**మహబూబ్ నగర్ టౌన్ నవంబర్18(జనం సాక్షి):** నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి 5 సంవత్సరం లు పూర్తి అయిన సందర్భంగా జిల్లాలోని స్వయం సహాయక సంఘాలు,విద్యా సంస్థలు, అంగన్ వాడిలలో ప్రభుత్వ ఆదేశాల ననుసరించి మంగళవారం మాదక ద్రవ్యాల నిరోధం పై సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో మాదక ద్రవ్యాల నిరోధక సాముహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.నగర పాలక సంస్థ అవారణలో మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి,మెప్మా పి.డి.యూసుఫ్,అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాజన్న అధికారులు, మెప్మా పట్టణ స్వయం సహాయక సంఘాల సి.ఓ.లు.,ఆర్.పి.లు,ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నగర పాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి,వన్ టౌన్ సి. ఐ.అప్పయ్య,ప్రిన్సిపాల్ భగవంత్ చారి,ఉపాధ్యాయులు, విద్యార్థులు మాదకద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

### జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో

## నషా ముక్త్ భారత్ కుషాల్ భారత్

**అమ్మిన వారికి జరిమానా, జైలు శిక్ష : సీనియర్ సివిల్ జడ్జి డి ఇందిరా**




**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్18 (జనం సాక్షి):** దేశ పౌరులంతా కలిసి కట్టుగా డ్రగ్స్ కు దూరంగా ఉండటం ద్వారా డ్రగ్స్ రహిత దేశంగా రూపొందించడం సాధ్యమవుతుందని జిల్లా లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి ఇందిరా పిలుపుని చ్చారు. మంగళవారం జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన నషా ముక్త్ భారత్ కుషాల్ భారత్ అనే ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ఆమె ప్రసంగించారు. డ్రగ్స్ రహిత సమాజానికి అందరం పూనుకోవాలని, డ్రగ్స్ వలన జరిగే అనర్థాలు గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. డ్రగ్స్ వినియోగం ద్వారా వచ్చే దుష్ఫలితాలు విద్యా ర్థుల జీవితాలు నాశనం చేయడంతో పాటు, వారి కుటుంబాలను సంక్షోభంలో నెట్టి వేస్తుందని తెలిపారు. డ్రగ్స్ తమతో కలిగి ఉండటం, వాటిని సరఫరా చేసిన వారికి అమ్మిన వారికి భారతీయ శిక్షాస్మృతి ప్రకారంగా జరిమానా, జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. ఒక సారి కేసు నమోదు అయితే విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని హెచ్చరించారు. జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజానికి దూరంగా ఉంటామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమములో జిల్లా పంచాయతీ అధికారి నిఖిల, సిడిపిఓ సైలశ్రీ, ఎక్సయిజ్ సూపరిండెంట్ సుధాకర్ యన్ సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ యస్ కె సింగ్, లెఫ్టినెంట్ కల్నల్ కెకెఎస్ మార్బుల్, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, రూరల్ సి.ఐ. గాంధీనాయక్, ఎక్సైజ్ సి.ఐ .వీరారెడ్డి, మహిళా పోలీసు స్టేషన్ సి.ఐ శ్రీనివాస్, సంకల్ప సంస్థకు చెందిన తిరుపతిరావ్, కళాశాల ప్రిన్సిపాల్ డా. పి కృష్ణమూర్తి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా విఇ చంద్రశేఖర్, కలశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## వైభవంగా విగ్రహ ప్రతిష్ట 10వ వార్షికోత్సవం

**బంగారు మైసమ్మకు ప్రత్యేక పూజలు**



**జడ్చర్ల, నవంబర్ 18 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట (డాక్) ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత విగ్రహ ప్రతిష్టాపన 10వ వార్షికోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవతకు, అమ్మవారి సింహ వాహనానికి అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత విగ్రహ ప్రతిష్టాపన 10వ వార్షికోత్సవ ప్రత్యేక పూజలలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపకులు, దేవాలయ కమిటీ అధ్యక్షులు గోనెల నరేందర్ మహేశ్వరి దంపతులు, ఉపాధ్యక్షులు గుండు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి జి. విజయ్ కుమార్, కార్యదర్శులు బుక్క శివ కుమార్, ఉల్లి యాదగిరి, మిద్దె నాగరాజు, భక్తులు పోల శ్రీనివాసులు అరుణమ్మ దంపతులు, రామారావు, రాజేష్, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధర స్థిరత్వం కేంద్ర బ్యాంకు బాధ్యత



వంటి ప్రభుత్వ ఆర్థిక జోక్యం అవసరమన్నారు. ఎన్నికైన ప్రభుత్వాలు స్వల్పకాలిక లక్ష్యాలతో, తిరిగి ప్రజామోదం పొందే లక్ష్యంతో పనిచేస్తాయి కాబట్టి, స్వతంత్ర కేంద్ర బ్యాంకు అవసరమని ఆయన స్పష్టీకరించారు. ధర స్థిరత్వం, వృద్ధి, ఉపాధికి మద్దతు ఇవ్వడం, ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడం అనేవి ఆర్బీఐ ప్రధాన లక్ష్యాలని డాక్టర్ దువ్వూరి చెప్పారు. ధర స్థిరత్వాన్ని తక్కువ, స్థిరమైన ద్రవ్యోల్బణంగా నిర్వచించడం ద్వారా, ద్రవ్య విధానం, రెపో రేటు ద్రవ్యోల్బణం, వినియోగం, పెట్టుబడి, మొత్తం ఆర్థిక కార్యకలాపాలను ఎలా ప్రభావితం చేస్తాయో ఆయన వివరించారు. 'ద్రవ్యోల్బణం పేదలపై అతి పెద్ద పన్ను'గా డాక్టర్ సుబ్బారావు అభివర్ణిస్తూ, డబ్బుల (కరెన్సీ)పై విశ్వాసాన్ని కొనసాగించడం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ దువ్వూరి వివరించారు. ఆర్బీఐ కీలక విధులను డాక్టర్ సుబ్బారావు ఏకరువు పెట్టారు. కరెన్సీని ముద్రించి-పంపిణీ చేయడం, ద్రవ విధానాన్ని రూపొందించడం, (విదేశీ) మారకపు రేట్లను నిర్వహించడం, ఆర్థిక సంస్థలు, మార్కెట్లను నియంత్రించడం, చెల్లింపు-పరిష్కార వ్యవస్థలను పర్యవేక్షించడం, ప్రభుత్వాలు, బ్యాంకులకు బ్యాంకర్ గా పనిచేయడం, ఆర్థిక అభివృద్ధి ప్రోత్సహించడం, ఆర్థికాభివృద్ధి అందరి దరికి చేర్చడమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా జీఎస్ బీ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, పీజీ విభాగాధిపతి ప్రొఫెసర్ రనజీ ప్రొఫెసర్ అజయ్ కుమార్వి,విద్యార్థులు ఎస్.శాండిల్యా, ఆర్.ఎస్.మీనాక్షి, జి.అన్సికలు తదితరులు ఉన్నారు.

# నేరాల నియంత్రణకు కార్డన్ సెర్చ్

మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్



**మెదక్, నవంబర్ 18 (జనం సాక్షి):** నేరాల నియంత్రణకు కార్డన్ సెర్చ్ దోహదం చేస్తుందని మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో మంగళవారం ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డిఎస్పి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో మెదక్ సబ్ డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు పోలీసు సిబ్బంది రంగంపేటలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి పోలీసు సిబ్బంది, అధికారులు వాహనాల ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను గ్రామపంచాయతీ వద్దకు తీసుకువచ్చి వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గ్రామస్తుల ఉద్దేశించి మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ మాట్లాడారు. గ్రామాలలో సురక్షితమైన భద్రత ను కల్పించడం కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్టివిటీ కార్యక్రమంలో భాగంగా కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని నేరం జరిగినప్పుడు ఆధారాలు సేకరించడంలో నిందితులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పాటునందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సీఐ జార్జ్, అల్లాదుర్గం సీఐ రేణుక, కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహినుద్దీన్, పాపన్నపేట సి పాపన్నపేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ మెదక్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ఎస్సైమెదక్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ఎస్సైలు, ఏ ఎస్ఐలు ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పథకం లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

**- తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి**



**తూప్రాన్ నవంబర్ 18( జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వితంతువులకు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకంగా జరగాలని తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి తెలిపారు.. ఈ పథకం ద్వారా కుటుంబానికి రు.20,000/- మంజూరు అవుతా యని, కావున కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం నకు ఎవరైనా అర్హులుంటే, గుర్తించి సహకరించాలని ఆర్డీవో స్వచ్ఛంద సంస్థలను అవగాహన కల్పించారు. అలాగే ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోగలరని డివిజన్ పరిధిలోనీ ప్రజలకు సూచించారు. ఈ పథకం యొక్క దరఖాస్తు కు కావలసిన ధ్రువపత్రాలు కింద చూపబడిన విధంగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హతలు వున్నవారు తహశీల్దారు కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని కోరారు, వారు మీ సేవ లో ధరఖాస్తు చేయనవసరం లేదని. ధరఖాస్తు ఫారాలు అన్నీ జిరాక్స్ సెంటర్ లలో లభిస్తాయని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## మహిళల రక్షణ కోసమే షీ టీంలు

**చారకొండ, నవంబర్ 18 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో మంగళవారం మహిళల భద్రతపై షీ టీం ఇన్చార్జులు వెంకటస్వామి, పద్మ ఆధ్వర్యంలో మహిళా భద్రత, సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలు తదితర అంశాలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా షీ టీం ఇన్చార్జిలు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. మహిళల రక్షణ కోసం జిల్లాలలో షి టీం ఏర్పాటు చేశామన్నారు.మహిళలు, విద్యార్థులు ఈవ్ టీజింగ్ గురైతే షీ టీమ్ కు వెంటనే స్పందిస్తుందని, ప్రతి మహిళ విద్యార్థినులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకో వాలని వారన్నారు. సోషల్ మీడియా ద్వారా అమ్మాయిలను ఇబ్బందులకు గురి చేస్తే షి టీం నెంబర్ కాల్ 8712657676 చేయాలని అన్నారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్ గురవుతారని వాటి జోలికి పోకుండా ఉండాలని ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని వారన్నారు. మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే బెదిరింపుకు గురైతే వెంటనే 100 నెంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ ఎస్ ఓ మంజుల, ఉపాధ్యాయురాలు, విద్యార్థినీలు తదితరులు ఉన్నారు.

# సీసీఐ పత్తి రైతుల పట్ల పిచ్చిపిచ్చి నిర్ణయాలు మానుకోవాలి

**- పత్తి కొనుగోలుకు స్లాట్ బుకింగ్ నిబంధనను వెంటనే తీసివేయాలి**

**- ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్**



**సంగారెడ్డి టౌన్ నవంబర్ 18 (జనం సాక్షి)** సీసీఐ పత్తి రైతుల పట్ల పిచ్చిపిచ్చి నిర్ణయాలు మానుకోవాలని,పత్తి కొనుగోలుకు ముందు స్లాట్ బుకింగ్ నిబంధనను వెంటనే తీసివేయాలనీ, సీసీఐ తాజా నిర్ణయం ఎకరానికి కేవలం 7 క్వింటాళ్ల పత్తి కొనుగోలుకు పరిమితం చేయడాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వ్యతిరేకించారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి కొనుగోలులో రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అని అన్నారు. పత్తి కొనుగోలుకు ముం దు స్లాట్ బుకింగ్ నిబంధనను వెంటనే తీసివేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. మూడు జిన్నిగ్ మిల్లులు ఒకే సారి ప్రారంభించి పత్తి కొనుగోలు చేయాలని కొత్త నిబంధనలతో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు హరీగోస పెడుతున్నాయని, రైతులకు నష్టం కలిగించే నిబంధనలు ఎత్తివేసి రైతులకు మేలు చేసే నిబంధనలు అమలు చేయాలని సీసీఐ పత్తి రైతుల పట్ల పిచ్చిపిచ్చి నిర్ణయాలు మానుకోవాలని సూచించారు. సాగు చేసిన కాలం మొదలు అక్టోబర్ వరకు వర్షాలు, వరదలు కారణంగా తెగుళ్లు, కాయ నల్లగామారడం, పత్తి కారిపోవడం లాంటి సమస్యలతో రైతులు సతమతమయ్యారు. ఎకరానికి కేవలం 7 క్వింటాళ్ల పరిమితి అధిక దిగుబడులు సాధించిన రైతులకు నష్టం కలిగిస్తుంది. గతంలో 12 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలనే నిబంధన ఉండేదని, దీనిని తగ్గించడం వల్ల రైతులు నష్టపోతున్నారు.ఇటీవల కురిసిన వర్షాలకు పత్తిలో తేమ శాతం పెరిగిందని ,8 నుంచి 12 శాతంలోపు తేమ ఉంటేనే పత్తి కొనుగోళ్లు చేపడుతామని సీసీఐ నిబంధనలు పెట్టడం సరికాదని, ఇది ముమ్మాటికీ దళారులు, ప్రైవేట్ వ్యాపారులకు లాభం చేకూ ర్చేందుకేనని మండిపడ్డారు. పత్తిలో తేమ శాతం 20 వరకు ఉన్నా కొను గోలు చేయాలని డిమాండ్ చేశారు..పత్తి అమ్మాలనుకునే రైతులను మరింత ఇబ్బంది పెట్టేందుకే కపాస్ కిసాన్ యాప్ అనే కొత్త నిబంధన తీసుకురా వడంతో రైతులు పత్తి అమ్ముకోలేని పరిస్థితి వచ్చిందని, ఈ యాప్ వినియో గంపై రైతులకు ఏ మాత్రం అవగాహన లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు హరిగోస పెడుతున్న నష్టం కలిగించే నిబంధనలు ఎత్తివేసి రైతులకు మేలు చేసే నిబంధనలు అమలు చేయాలని కోరారు.

## 20న సంగారెడ్డిలో ఉద్యోగ మేళా

**- నాలుగు కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు**

**- జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారిణి జ్యోతి**

**సంగారెడ్డి, నవంబర్ 18( జనం సాక్షి)** ఈ నెల 20 గురువారం ఉదయం 10 గంటలకు, పాత డిఆర్డిఏ కార్యాలయం, బైపాస్ రోడ్, సంగారెడ్డి లో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారిణి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ-యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ-సెర్ప్ (ఇ.జి.యం.యం) ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారిణి జ్యోతి తెలిపారు. ఉద్యోగ మేళాలో మొత్తం నలుగురు ప్రైవేటు కంపెనీలు పాల్గొని వివిధ విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయనున్నాయని వివరించారు. జేప్టో, బ్లింకిట్, జి 4ఎస్, డి -మార్ట్ కంపెనీలు మొత్తం 290 ఖాళీలకు ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి. జీప్టో కంపెనీలో పికెర్, పాకర్ పోస్టులకు 100 ఖాళీలు ఉండగా, 10వ తరగతి పాస్ అయిన అభ్యర్థులు 18%-%30 సంవత్సరాల మధ్య వయస్సుతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కనీస వేతనం రూ 14,229 నుండి రూ 15,000 వరకు ఉంటు oదని పేర్కొన్నారు. బ్లింకిట్ సంస్థలో డెలివరీ రైడర్ పోస్టులకు 50 ఖాళీలు ఉంటాయని, కనీస వేతనం రూ 10,000 గా నిర్ణయించబడిందని తెలిపారు. పటాన్‌చెరువులో పనిచేయనున్న జి 4ఎస్ సంస్థలో సెక్యూరిటీ గార్డ్స్ నియామకానికి 40 పోస్టులు ఖాళీగా ఉండగా, 10వ తరగతి పాస్ అయిన 18%-%35 ఏళ్ల వయస్సు గల అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని జిల్లా సంస్థ వెల్లడించింది. అదే విధంగా డి -మార్ట్ సంస్థలో పికెర్, పాకర్, ప్రమోటర్స్ పోస్టులకు 100 ఖాళీలు ఉండగా, 10వ తరగతి లేదా అంతకంటే పై అర్హత కలిగిన 18%-%25 ఏళ్ల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు , జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సిబ్బంది ఏజాజ్ అహ్మద్ - 9966464500 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# హోతి(కే) డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు నీటి సరఫరా చేయాలి

**- వారంలో నీటి సరఫరా చేయకుంటే ఆందోళన ఉధృతం - సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజు**



**జహీరాబాద్ టౌన్, నవంబర్ 18( జనం సాక్షి)** జహీరాబాద్ నియోజకవర్గంలోని హోతి(కే) లో డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు నీటి సరఫరా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజు అన్నారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ హోతి(కే) లో డబల్ బెడ్ రూమ్ ఇళ్ళ కు ఇప్పటివరకు నీటి సరఫరా పూర్తిస్థాయిలో చేయకపోవడం, వీధి దీపాలు వెలగక ప్రజలు పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తక్షణమే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజానీకాన్నీ సమీకరించి ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికీ అధికారుల చుట్టూ అనేకసార్లు తిరిగి విన్నవించిన పరిష్కారం కాలేదని, పిడి హామీ ప్రకారమైన సమస్య పరిష్కారం కాకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామ ని అన్నారు. సమస్య పరిష్కారానికి సంగారెడ్డి లోనీ హౌసింగ్ కార్పొరేషన్ పిడిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యుడు మహిపాల్, నాయకులు సంతోష్, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు నిర్మల స్వప్న, సోనీ తదితరులూాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కుల అందజేత

**రాజాపూర్, నవంబర్ 18(జనంసాక్షి) :** మండల పరిధిలోని రంగారెడ్డిగూడ, కల్లేపల్లి, గుండ్లపొట్లపల్లి, తిరుమలాపూర్, దొండ్లపల్లి,కుచ్చర్ కల్,ఖానాపూర్, బీబీనగర్, మల్లేపల్లి, ఇద్గాన్ పల్లి, చెన్నవెల్లి, రాజాపూర్ గ్రామాలకు చెందిన నూతన వధువులకు 30 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమం తహశీల్దార్ కార్యాల యంలో మంగళవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్ ముఖ్య అతిథి గా పాల్గొని చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఉంటుందని, ప్రజాపాలనలో ప్రతి ఒక్కరికి లబ్ధిచేకురుతుందని అన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమైనావని, బడ్జెట్ తేవడంలో ఎమ్మెల్యే కృషి చాలా ఉందని మన ఎమ్మెల్యే మన గ్రామాల్లో అభివృద్ధి కోసమే కృషి చేస్తున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాధాకృష్ణ, జనంపల్లి శశికళా రెడ్డి, శ్రీనివాస్ నాయక్, పోలేపల్లి యాదయ్య, శ్రీకాంత్ రెడ్డి, మోటే సత్యం, గోనెల రమేష్, కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పూజలు



**రాజాపూర్, నవంబర్ 18(జనంసాక్షి) :** మండల పరిధిలోని రంగారెడ్డిగూడ గ్రామంలో మహిళామణులు కార్తీకమాసంలో అతి పవిత్రంగా బావించే ఉసిరి వృక్షానికి పూజ, దీపార్చన, వనభోజనాలు కార్యాక్రమాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణా కుమారి,శ్రావణి, అంబిక,లావణ్య, మౌనిక,నవనీత,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులపై విధించిన ఆంక్షలు వెంటనే ఎత్తివేయాలి

**- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహా గౌడ్**

**మక్తల్, నవంబర్ 18 (జనంసాక్షి)**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి రైతుల పై విధించిన ఆంక్షలు వెంటనే వృక్తివేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహా గౌడ్, పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతుడు డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పత్తి రైతుల దగ్గర ఎకరానికి 7 క్వింటాల్ మాత్రమే కొనుగోలు చేయడము సరైనది కాదని 12 క్వింటాల వరకు ఎకరానికి కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. 8 శాతం నుంచి 12 శాతం వరకు పెంచడం సరైన పద్ధతి కాదన్నారు. సిసిఐ ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో అస్తవ్యస్తంగా కొనుగోలు చేయడం జరుగుతుందని దీని వలన రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిన్నింగ్ మిల్లు యజమానులు చెప్ప చేయకుండా సమ్మె చేయడం వలన రైతులు గత రెండు మూడు రోజుల నుంచి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మిల్లు యజమానులతో మాట్లాడి వెంటనే పత్తి కొనుగోలు డిమాండ్ చేశారు. దాదాపు రెండు రోజుల నుంచి రైతులు మిల్లుల వద్ద ట్రాక్టర్ల ద్వారా పత్తిని తీసుకొచ్చి కొనుగోలు చేయకపోవడం రైతులు రాత్రి వేళల్లో రోడ్లపైనే కాపలా కాసే పరిస్థితి దాపరించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించినప్పటికీ రైతులకు పత్తికి ధర పెంచలేదని దేశం 10 వేలు మద్దతు ధరలను కల్పించాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో మునిసిపల్ మాజీ కౌన్సిలర్ అన్వర్ హుస్సేన్, శివారెడ్డి, చందాపురం అశోక్ కుమార్ గౌడ్, మనన్, జుట్ల సాగర్, అనీల్, ఎలిగండ్ల బాలప్ప, తదితరులు పాల్గొన్నారు.



# పత్తి దిగుమతి సుంకం ఎత్తివేయాలి





జిల్లా వ్యాప్తంగా 50లక్షల ఎకరాలలో పత్తి సాగు చేశారని, అకస్మాత్తుగా సి.సి. ఐ కేంద్రాలు,జిన్నింగ్ మిల్లులు కొనుగోలు నిలిపివేయడంతో రైతులు పడిగాపులు కాస్తున్నారని దుయ్యబట్టారు. బి.జె.పి,కాంగ్రెస్ పార్టీలకు చెరొక 8మంది ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ప్రయోజనం లేకపోయిందని, రైతులు మద్దతు ధరలేక,యూరియా దొరకక,బోనస్ లేక,రుణ మాఫీ కాక,కరెంట్ కోతలతో హరిగోస పడుతుంటే, పట్టించుకోకుండా రాజకీయ ప్రయోజనాల కోసం, రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రంలో 12క్వింటాలు,కొనుగోలు చేస్తుంటే కపాస్ యాప్ ద్వారా తెలంగాణలో 7క్వింటాలు కొనడం ఏమిటని ప్రశ్నించారు. సి.సి. ఐ కేంద్రాలు,జిన్నింగ్ మిల్లుల మధ్య సమన్వయం చేసి, పత్తి కొనుగోలు ప్రారంభించాలి అని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. కె.సి.ఆర్ హయాములో మద్దతు ధరతో రైతులు మహారాజులాగా బ్రతికితే, కాంగ్రెస్ పార్టీ హయాములో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. వెంటనే జిల్లా వ్యాప్తంగా పత్తి నీ మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని, నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా రైతు సమితి మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,మాజీ జెడ్. పి.టి.సి రఘుపతి రెడ్డి,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మండల పార్టీ అధ్యక్షులు వేణుయాదవ్,వనం.రాములు,కె.మాణిక్యం,సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి,జితేందర్ రెడ్డి,పెద్దింటి. వెంకటేష్, దిలీప్ రెడ్డి,ఎద్దుల.సాయి కుమార్,తిరుపతి రెడ్డి,కుమార్ యాదవ్,వడ్డే. రమేష్,ఖాజా గోరి, స్టార్. రహీమ్,జోహెబ్ హుస్సేన్,మహేశ్వర్ రెడ్డి,హరీఫ్ పాషా, చిట్యాల.రాము,అంజి మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులను సన్మానించిన అంగన్వాడి ఉపాధ్యాయులు

**వీపనగండ్ల, నవంబర్ 19 (జనం సాక్షి)**
వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో వయోవృద్ధులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వయోవృద్ధులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఎల్ఎఫ్ఎల్ హెడ్ మాస్టర్ సాయిలత అంగన్వాడీ ఉపాధ్యాయులు సుగుణ భాయ్ కమల ఎల్లమ్మ సువర్ణ మహేశ్వరి అన్నారు.వృద్ధాప్యంలో ఉన్న వారిని పిల్లలు సుఖ పెట్టవలసిన బాధ్యత ఉందని అందుకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకునే చట్టాలు అమలులో ఉన్నాయని అన్నారు. వృద్ధులను ఇబ్బందులకు గురి చేసే వారిపై చర్యలకై హెల్ప్ లైన్ నెంబర్ 1456 ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల్లోని అంగన్వాడీ ఉపాధ్యాయులు కృష్ణమ్మ,పారిజాత, చంద్రకళ,మాధవి, లక్ష్మి, భానుమతి,అంగన్వాడి హెల్పర్లు నీరజ,కృష్ణవేణి, ఉడుత రాదా,చెన్నమ్మ,లచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**నీరా తాటి ఈత ఉత్పత్తులను ప్రోత్సహించుటకు పరిశ్రమలు ఏర్పాటు చేయాలి**

**కేజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి**



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 18 :** కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నీరా తాటి ఈత ఉత్పత్తులను ప్రోత్సహించుటకు పరిశ్ర మలు ఏర్పాటు చేయాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి డిమాండ్ చేశారు. మంగళవారం చేర్యాల పట్టణంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా మహా సభ నిర్వహించారు.

ముఖ్య అతిథిగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిది హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి భవిష్యత్తులో పోరాటాలు ఉద్యమాలు నిర్వహించడం కోసం ఈనెల 28,29,30 తేదీలలో సూర్యపేట పట్టణంలో నాలుగవ రాష్ట్ర మహాసభలు నిర్వహించబోతు న్నామని 28వ తేదీన జరిగే గీతన్న రణభేరి భారీ బహిరంగ సభకు సిద్దిపేట జిల్లా కల్లుగీత కార్మికులు కదిలి రావాలని ఆయన పిలుపుని చ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు కోహెడ కొమురయ్య,బండకింది అరుణ్, రాష్ట్ర కమిటి సభ్యులు అనగొని నర్సింలు, పచ్చిమట్ల రవీందర్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పోతుగంటి లింగం,ఆకుల కనకయ్య, పల్లిపాటి కనక గౌడ్ ,కోల సత్తయ్య, రణం వెంకటేశ్వర్లు, మంద శ్రీనివాస్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ హన్మండ్ల కాడి నవీన్ ,వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు టిఏస్టి బాధ్యులు కొయ్యడ బాలయ్య, అంజాల బుచ్చిరాములు, బందారం కనకబ్రం,గుడాల గణేష్, కొయ్యడ మల్లేశం,సుంకరి నర్సయ్య, తాళ్ళపల్లి కనకయ్య, నాచగొని శ్రీనివాస్, ఆకుల ప్రదీప్, గొల్లపల్లి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న విత్తనాల పంపిణీ

**రాజాపూర్, నవంబర్ 18(జనంసాక్షి) :** మంగళవారం రాజాపూర్ మండలంలోని రాజాపూర్ రైతువేదికలో వ్యవసాయ శాఖ యూనివర్సిటీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ సునీల్ వర్మ, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రైతులకు అధిక దిగుబడులను ఇచ్చే మొక్కజొన్న విత్తనాలను యూనివర్సిటీ ఆధ్వర్యంలో, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. కుచ్చర్ కల్ గ్రామంలోని 40 మంది అభ్యుదయ రైతులను ఎంచుకొని వారికి నాణ్యమైన అధిక దిగుబడినిచ్చే విత్తనాలను సరఫరా చేయడం జరిగింది. ఒక్కొక్క రైతుకు ఒక్కొక్క ఎకరానికి సరిపడే విత్తనాలను అందజేయడం జరిగింది. ఇది ముఖ్యంగా ఇందనంకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించే ఇథనాల్ ఉత్పత్తి కొరకు మొక్కజొన్న పంట పెంపు విస్తీర్ణంలో భాగంగా మొక్కజొన్న పంటను గణనీయంగా పెంచాలనే ఉద్దేశంతో విత్తనాలను సరఫరా చేయడం జరిగిందని రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించి మంచి లాభాలు గడించాలని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. రైతుల దగ్గరికి క్రమం తప్పకుండా వ్యవసాయ శాస్త్రవేత్తలు కంపెనీ ప్రతినిధులు వచ్చి పంటలను పరిశీలించి తగు సలహాలు సూచనలు ఇస్తారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసులు పయనీర్ కంపెనీ ప్రతినిధులు కళ్యాణ్ , రైతులు డైరెక్టర్ నాగిరెడ్డి , మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఐక్యత స్ఫూర్తితో దేశ అభివృద్ధికి కృషి చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు**

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 18 (జనం సాక్షి)**
దేశ సమగ్రతను కాపాడేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన ధైర్య సాహసాలు మనందరిలో ప్రతినిత్యం ఐక్యత స్ఫూర్తిని కలిగిస్తాయని ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. దేశ తొలి ఉప ప్రధాని,కేంద్ర హెూం శాఖ మంత్రిగా పనిచేసిన భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని కేంద్ర యువజన,క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏక్ భారత్, ఆత్మ నిర్భర భారత్ నినాదంతో,నెహ్రూ యువ కేంద్రం మహబూబ్ నగర్ వారి సహకారంతో మంగళవారం గద్వాల తేరు మైదానం నుంచి పట్టణ పురవీధుల మీదుగా యూనిటీ మార్చ్ జిల్లాస్థాయి ఐక్యత పాదయాత్ర నిర్వహించారు. ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ నర్సింగరావు పాల్గొని నిర్వాహకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి,భారతమాత, వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు పూజలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్మరించుకుంటూ ప్రభుత్వం



దేశవ్యాప్తంగా పాదయాత్రలు, ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం అదనపు కలెక్టర్ నిర్వాహకులతో కలిసి జెండా ఊపి ఐక్యత పాదయాత్ర ను ప్రారంభించారు.పలు పాఠశాలల విద్యార్థులు జాతీయ జెండాలు చేతబూని దేశభక్తి నినాదాలు చేస్తూ మార్చ్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సారథి, ఇతర కళాకారులు దేశభక్తి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. డ్రగ్స్, మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాష్ట్రీయ ఏకత దివస్ పై విద్యార్థులు, యువత తో వేరువేరుగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం ఉమ్మడి జిల్లా అధికారి కోటా నాయక్,గద్వాల మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్,పాదయాత్ర కమిటీ కన్వీనర్ బండల వెంకటో రాములు,కో కన్వీనర్ అనిల్ కుమార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఎంపీ చామల, కొమ్మూరి పరామర్శ



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 18 :** మండలంలోని కాశే గుడిసెల గ్రామానికి చెందిన షేక్ మదర్ (32) నిరుపేద కుటుంబం కావడంతో కుటుంబం జీవనం కోసం 10 సంవత్సరాల క్రితం దుబాయికి వెళ్లి అక్కడే కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల దుబాయిలోనే ఓ అస్పత్రి లో గుండె శాస్త్ర చికిత్స వైద్యం తీసుకున్న అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న మదర్ శుక్రవారం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. మంగళ వారం స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి ద్వారా విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లు మదర్ కుటుంబ సభ్యులను ఫోనులో పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని మనోధైర్యాన్ని ఇవ్వడంతో పాటు వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. మదర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ చేర్యాల అధ్యక్షులు మంజే మల్లేశం, గ్రామ మాజీ సర్పంచ్ షేక్ సమీర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పాఠశాల పరిశీలన





**రాజాపూర్, నవంబర్ 18(జనంసాక్షి) :** మండలంలోని రాజాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల కల్లేపల్లి గ్రామాల్లో పాఠశాలలను ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఉషారాణి, డీఈఓ ప్రవీణ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. పాఠశాల తరగతి గదులు శుభ్రంగా ఉంచుకోవడం పాత సామాగ్రిని కమిటీ అనుమతి తో తీసివేయడం, మధ్యాహ్నం భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్న రాష్ట్ర పరిశీలకురాలు, కల్లేపల్లి పాఠశాలలో కూరగాయల మొక్కల పెంపకాన్ని చేశారు. ఎంఈఓ సుధాకర్, సిఎంఓ సుధాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఇబ్రహీం, విష్ణువర్ధన్ గౌడ్, ఉపాధ్యా య బృందం పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో ఎస్సై, ఏఈ

రూ.40 వేలు లంచంగా ముట్ట చెబితే ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేస్తానని, ముందుగా 20వేలు చెల్లించాలని, చెప్పడంతో విదిలేక బాధితులు మహబూబ్నగర్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణను కలిశారు. జరిగిన ఈ తదంతు గురించి వారికి చెప్పడంతో మంగళవారం నాడు వలపన్నీ, బాధితుల నుండి 20 వేలు లంచం, తీసుకుంటుండగా పట్టుకున్నారు. బుధవారం నాడు హైదరాబాదులోని నాంపల్లి కోర్టులో హాజరు పరుస్తామని, ఏసీబీ డీఎస్పీ బాల కృష్ణ తెలియజేశారు. ఎవరైనా లంచం అడుగుతే తమకు నేరుగా కానీ,టోల్ ఫ్రీ వాట్సాప్ ట్విట్టర్ ఫేస్బుక్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

**- సిఐటియు రాష్ట్ర నాలుగో మహాసభలు జయప్రదం చేయండి**

**కొండాపూర్ నవంబర్ 18 (జనం సాక్షి)**
మినీ గూడ్స్ రవాణా రంగ కార్మికుల జనరల్ బాడీ సమావేశం మల్కాపూర్ చింతల్ ఆటో అడ్డా వద్ద నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ హాజరయ్యారు. సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులుగా గుర్తించాలన్నారు. వెల్ఫేర్ బోర్డు ద్వారా వచ్చే సౌకర్యాలని రవాణా రంగ కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికులకు నష్టం చేసే హిట్ అండ్ రన్ 106(1) ఇట్ల చట్టాన్ని రద్దు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగ కార్మికులకు ఇస్తానన్న 12000 రూపాయలు వెంటనే ఇవ్వాలన్నారు. ట్రాఫిక్ అధికారులు చాలాన్ల పేర్లతో డ్రైవర్ల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని వారు మండిపడ్డారు. చాలాండ్ల పేర్లతో దందా చేస్తున్న పోలీస్ అధికారుల పైన



కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ మహాసభల జయప్రదానికి కార్మికులందరూ విరీవిరిగా విరాళాలు ఇచ్చి మహాసభల జయప్రదానికి సహకారం అందించాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజయ్య, బాబురావు, యూనియన్ నాయకులు, వెంకటేశం, పాండు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**ప్రసూతి, శిశు వైద్య విభాగాలను బలోపేతం చేసే దిశగా చర్యలు**

**మెదక్ మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్**

**మెడికల్ కళాశాల, నిర్మాణం పూర్తి దశలో ఉన్న క్రిటికల్ కేర్ సెంటర్, మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 18(జనం సాక్షి):** వైద్య విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, అత్యంత నాణ్యత ప్రమాణాలతో క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణం చివరి దశలో ఉందని, ప్రసూతి, శిశు వైద్య విభాగాలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ పట్టణ పిల్లికోట్టాల్. మెడికల్ కళాశాల ,క్రిటికల్ కేర్ సెంటర్, మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా మెడికల్ కళాశాలలో తరగతి గదులు,ల్యాబులు, డెమోరూమ్లు ,లైబ్రరీ లను పరిశీలించారు. విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మొదటి సం:లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. మెడికల్ విద్యార్థులు ర్యాగింగ్ కు దూరంగా



ఉండాలని,ర్యాగింగ్ చట్టాలు కఠినంగా ఉన్నాయని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా,అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఈ నెలలోనే రెండవ సంబీ విద్యార్థులకు తరగతులు ప్రారంభం కావడం తో వారికి హాస్టల్ సదుపాయం, ప్రశాంత వాతావరణం లో తరగతులు,ప్రాక్టికల్స్, డెమో లు నిర్వహించి ఉన్నత వైద్య విద్యార్థులు గా తీర్చి దిద్దాలన్నారు. మెడికల్ కళాశాల లో ఏవైనా పెండింగ్ పనులుంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణం చివరి దశలో ఉన్న క్రిటికల్ కేర్ సెంటర్ ను పరిశీలించారు. తొందరలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మాతా



శిశు కేంద్రంలో రోగులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలో అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి శ్రీరామ్ ,ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ నితిన్ కాబ్రా, సూపరిడెంట్ సునీత, డి సి హెచ్ ఎస్ శివ దయాల్, వివిధ,ప్రొఫెసర్లు,, ఆరోగ్య శాఖా అధికారులు పాల్గొన్నారు.






# చిన్నగొట్టిముక్ల జడ్పీహెచ్ఎస్ కు సౌండ్ సిస్టమ్ వితరణ

**శివ్వంపేట నవంబర్ 18 జనంసాక్షి:** జీఎంఆర్ సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, చరణ్ లు మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలను మంగళవారం సందర్శించి, అక్కడి సమస్యలను అడిగి తెలుసుకొని పాఠశాలకు సౌండ్ సిస్టమ్ ను బహుకరించారు. ఆతరువాత రొడ్డు బద్రత గురించి విద్యార్థులుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవో బుచ్చానాయక్ మాట్లాడుతూ సమాజ సేవ చాలా గొప్పదని సమాజ సేవ చేయడం మన అందరి భాద్యత అని వివరించారు. జీ ఎం ఆర్ సంస్థ కు విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

# ఎస్సీ విద్యార్థుల ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు చేసుకోండి

**- జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత**

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 18 (జనం సాక్షి) :** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ విద్యార్థుల ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత తెలిపారు. కొత్త పథకం కింద 5-8వ తరగతి విద్యార్థులు, రాజీవ్ విద్యా దీవెన పథకం కింద 9-10వ తరగతి విద్యార్థులు ఉపకార వేతనాల కోసం డిసెంబర్ 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలనీ సూచించారు. విద్యార్థులు బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీసు ఖాతా తెరచి, ఖాతాను ఆధార్‌తో అనుసంధానం చేయాలి. అలాగే ఆధార్ బయోమెట్రిక్ ధృవీకరణ తప్పనిసరి అని తెలిపారు. 2024-25 నుండి ఉపకార వేతనాలు నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ అవుతాయనీ తెలియజేశారు. అర్హులైన ప్రతి ఎస్సీ విద్యార్థి విధిగా దరఖాస్తు చేసుకోవాలని ఒక ప్రకటన ద్వారా కోరారు.

# విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చెసుకోండి

**కార్యదర్శి ప్రతాప్**

**నారాయణపేట నవంబర్ 18(జనం సాక్షి):** విద్యార్థులు చదువు తోపాటు విద్యార్థులు గ్రం థాలయాన్ని సద్వినియో గం చేసుకోవాలని నారాయణపేట గ్రంథాలయ కార్యదర్శి ఎం.ప్రతాప్ అన్నారు. పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలతో పాటు దేశ విదేశ విషయాలు తెలుసు కోనేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. గ్రంథాలయ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్బ ంగా మంగళవారం జిల్లా గ్రంథాల శాఖ ఆధ్వ ర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశా లలో పట్టణంలోని పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన చిత్ర లేఖనం పోటీలలో 150మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ శిల్ప, రామ్మోహన్ సిబ్బంది రఘు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేసి బాధితులకు అండగా నిలవాలి

**ఇన్వెస్టిగేషన్ల లో మెళకువలు నేర్చుకోవాలి**

**రోడ్డు ప్రమాదాలు, ఆన్లైన్ మోసాలపై అవగాహన కల్పించాలి**

**వివాహా, శుభ కార్యాలయాల్లో హిజ్రాలు ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**






**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 18( జనం సాక్షి)**
ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తు చేసి బాధితులకు అండగా నిలవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పోలీసు అధికారులకు సూచించారు. మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్‌లో భాగంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్, ఎబ్.బి.డబ్ల్యా కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇన్వెస్టిగేషన్ లో వేగం పెంచాలని, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని అధికారులకు సూచించారు. లాంగ్ పెండింగ్ కేసుల చేధనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ఇన్వెస్టిగేషన్లో సందేహాలు ఉంటే, ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఎస్. హెచ్.ఓ లు తమ ఏరియాలో గల ప్రతి గ్రామాన్ని సందర్శించి, ఆయా ప్రాంతాలలో గల సమస్యలను తెలుసుకోవాలని అన్నారు. విలేజ్ పోలీసు అధికారులు తమకు కేటాయించిన గ్రామలపై పూర్తి అవగాహన కలిగి, ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు. రౌడీ షీటర్స్, సస్పెక్ట్ ల కదలికలై నిఘా ఉంచి, తరుచూ చెక్ చేయాలని అన్నారు. బ్లూకోల్ట్స్ మరియు నైట్ పెట్రోలింగ్ సిబ్బంది "పాపిలోన్ డివైస్" లను వినియోగిస్తూ అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్స్ సేకరించాలన్నారు. విమెన్ సేఫ్టీ, రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్లైన్ మోసాల గురించి ఆయా ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరచలాని అన్నారు. వివాహాలు, గృహ ప్రవేశం వంటి శుభకార్యాలయాల్లో, బిక్షాటనలో హిజ్రాలు తాము అడిగిన డబ్బును ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, లేదంటే అసభ్యకరంగా ప్రవర్తిస్తామని ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకోవాలి ఎస్. హెచ్.ఓ లకు సూచించారు. అనంతరం యస్. హెచ్.ఓ వాహనాలను తనిఖీ చేస్తూ ప్రతి వాహనాన్ని రెగ్యులర్ సర్వీసింగ్ చేయిస్తూ, ఎలాంటి రిపేర్స్ లేకుండా పూర్తి కండిషన్ లో ఉండే విధంగా చూసుకోవాలని డ్రైవరులకు సూచించారు. వివిధ విభాగాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులను, సిబ్బందిని ఎస్పీ గారు అభినందించి, రివార్డ్ లు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు.ఎస్పీ సిహెచ్. రఘునందన్ రావ్, డియస్పిలు సత్యయ్య గౌడ్, ప్రభాకర్, వెంకట్ రెడ్డి, సైదా నాయక్, సురేందర్ రెడ్డి, ఎఆర్. డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ రమేష్, కిరణ్ కుమార్, నాగేశ్వర్ రావ్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్ఇన్స్పెక్టర్స్ పాల్గొన్నారు.

# నర్సింగ్ కాలేజ్‌కి మనీషా,మహేశ్వరి పేర్లు పెట్టాలి

**- డాక్టర్ ప్రేమ్ కుమార్**



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 18 (జనం సాక్షి)**
త్వరలో గద్వాల జిల్లాలో ప్రారంభం కానున్న ప్రభుత్వ నర్సింగ్ కాలేజి కొత్త బిల్డింగ్ కి మనీషా, మహేశ్వరి పేర్లు పెట్టాలి అని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు. గద్వాల ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ లో చదువుతూ ఘోర రోడ్డు ప్రమాదం లో మరణించిన నర్సింగ్ విద్యార్థినులు మనీషా మరో మహేశ్వరి లు మనకు ఎప్పుడు గుర్తు ఉండాలని ఆయన అన్నారు. ఈ విషయము గురించి జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మి నారాయణ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. నర్సింగ్ విద్యను అభ్యసించి ఎందరో రోగుల ప్రాణాలు కాపాడాల్సిన వారి ఇద్దరూ ఘోర రోడ్డు ప్రమాదం లో మర ణించడం దుర దృష్టకరమైన విష యమని, నర్సింగ్ కాలేజ్ లో లైబ్రరీ కి లేదా హాస్టల్ కి వీరి ఇద్దరు పేర్లు పెట్టడం వల్ల వారిని చిరకాలం మనం గుర్తించుకున్నవాళ్లం అవుతామని డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.

# దత్త జయంతి మహెూత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



**న్యాల్ కల్, నవంబర్ 18, (జనం సాక్షి) :** న్యాల్ కల్ మండలం, మల్గి గ్రామ శివారులోని శ్రీ సిద్ధి లింగేశ్వర ఆలయం, శ్రీ జగదీశ్వరి మాత.. అనుగ్య శిష్యులు మంగళవారం న్యాల్ కల్ గోడపత్రికను ఆవిష్కరించారు. కర్ణాటక రాష్ట్రం, బీదర్ జిల్లా, బాల్కి తాలూకా, ఖానాపూర్ గ్రామ శివారులోని ఆనందాశ్రమంలో ఈ నెల 27 నుండి డిసెంబర్ 4 వరకు కొనసాగే శ్రీ దత్త జయంతి మహెూత్సవాల వేడుకల గోడపత్రికను ఆవిష్కరించారు.

జాతర ఉత్సవానికి శ్రీ జగదీశ్వరి మాత భక్తగణం అధిక సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాలను విజయవంతం చేయాలని స్థానిక భక్తులు కోరారు. ఈ నెల 27 నుండి డిసెంబర్ 4 వరకు కొనసాగే వేడుకకు ప్రతిరోజు.. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన పలువురు మఠాధి, పీఠాధి పతులు హాజరై భక్తులకు మార్గదర్శనం చేయనున్నారు. అనునిత్యం రాత్రి నుండి తెల్లవారుజాము వరకు సంగీత కచేరి కార్యక్రమాలు జరగనున్నాయి. కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 3న శ్రీ జగదీశ్వరి మాతకు తులాభారం, 4న పల్లకి సేవ కార్యక్రమాలు జరగనున్నాయి. దశాబ్ద కాలానికి పైగా ప్రతి ఏటా దత్త జయంతి మహెూత్సవాలు ఆనందాశ్రమంలో అత్యంత ఘనంగా కొనసాగుతాయి. గోడపత్రిక ఆవిష్కరించిన వారిలో శ్రీ జగదీశ్వరి మాత భక్తులు శ్రీనివాస్, భద్రు స్వామి, వెంకట్, శివస్వామి, శంకర్, పండరి, మోహన్ ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడలకు వికాస్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

**విద్యార్థులను అభినందించిన వికాస్ యాజమాన్యం డాక్టర్ భాస్కరరావు, మధుమోహన్**









**సిద్దిపేట, నవంబరు 18 (జనం సాక్షి)**
69వ రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ టోర్నమెంట్‌కు సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపం లోని వికాస్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైన ట్లు ప్రిన్సిపల్ మధుమోహన్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో అండర్ 17ఫుట్ బాల్ గవర్నమెంట్ లో మూడో స్థానంలో రాకేష్, అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్‌కు మన్విత్ రెడ్డి, అభినవ్ రెడ్డిలు ఎంపికైనట్లు తెలిపారు. క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ఆటలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాలై యాజమాన్యం డాక్టర్ భాస్కరరావు ప్రిన్సిపాల్ మధుమోహన్ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. క్రీడా పోటీలలో రాణించి మరింత ముందుకు వెళ్లాలని వారు సూచిం చారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి మంచి ప్రతిభను కనబరచాలని విద్యార్థులకు సూచించారు క్రీడలతో విద్యార్థులకు శారీరక తో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవచ్చు అని అన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**సంగారెడ్డి ప్రతినిధి,నవంబర్ 18 (జనం సాక్షి) :** విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అదనపు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం నషా ముక్త్ భారత్ అభియాన్ 5వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో మహిళా శిశు వికాలంగుల, వయోవృద్దుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్విని యోగం, అక్రమ రవాణాపై సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల్ సుల్తాన్పూర్ లోని జేఎన్టీయూ యూనివర్సిటీ విద్యార్థినీ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా న్యాయ అధికార సేవా సంస్థ కార్యదర్శి , జిల్లా సంక్షేమ అధికారి కె.లలిత కుమారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సమన్వయముతో సంగారెడ్డి జిల్లా లో మాదక ద్రవ్యాల మహిళా శిశు సంక్షేమఅక్రమ రవాణా ను అరికట్టేందుకు మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎక్సైజ్ సీఐ జోగిపేట్ సాగర్ రెడ్డి, జేఎన్టీయూ యూనివర్సిటీ ప్రొఫెసర్ విశ్వనాధ్ రాజు, దివ్యాంగుల శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేషం, నషాముక్తుభారత్ అభియాన్ కమ్యూనిటీ సిబ్బంది పాల్గొన్నారు.

**మాదక ద్రవ్యాల బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు**

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి బ్యూరో నవంబర్18 జనంసాక్షి**

దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన యువత మాదక ద్రవ్యాల బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పిలుపునిచ్చారు. నషాముక్త్ భారత్ అభియాన్ (మిషన్ పరివర్తన) కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు, అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన యువతలో కొంతమంది తప్పుడు స్నేహం, దురలవాట్ల వల్ల మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను చేతులారా నాశనం చేసుకోవడమే కాకుండా తమ తల్లిదండ్రులకు శోకాన్ని మిగుల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లికార్జున్ మాట్లాడుతూ డ్రగ్స్ ఎన్ని రకాలుగా ఉంటాయి, వాటి వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. సుధారాణి,వనపర్తి జిల్లా ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి ప్రభుత్వ వైద్యకాల ప్రిన్సిపాల్,డా "మల్లికార్జున్, వనపర్తి జిల్లా సంక్షేమ అధికారి, డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షు రాలు, చెన్నమ్మ తామస్, ఎక్సైజ్ సీఐ, వెంకట్ రెడ్డి,వనపర్తి సీఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ,నరేష్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, ఏ.హెచ్.టి.యు ఎస్సై, అంజద్, జిల్లా బాలల సంరక్షణ అధికారి, రాంబాబు, పోలీస్ పిఆర్వో రాజ గౌడు,వైద్య కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్ గా పనిచేయాలి**

**- జిల్లా ఎస్పీ వినీత్**





**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 18(జనం సాక్షి):** నషా ముక్తా భారత్ అభియాన్ ఐదేళ్ల పూర్తి సందర్భంగా నారాయ ణపేట జిల్లా ఎస్పీ కార్యాల యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పౌరుడు, ముఖ్యంగా ప్రతి పోలీసు, యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్‌గా పనిచేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ బారిన పడిన, రవాణా చేస్తున్న, అమ్మిన అట్టి వ్యక్తుల సమాచారం లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరు గుతుందని అన్నారు. అదనపు ఎస్పి ఎండి రియాజ్ హూల్ హక్, డిఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్,సి ఐ.శివ శంకర్, ఎస్సై లు వెంకటేశ్వర్లు, నరేష్, సురేష్, పురుషోత్తం, సునీత, సిబ్బంది, డిపిఓ పాల్గొన్నారు.

**మాదక ద్రవ్యాలను దరిచేరనీయం**

**- జాజాపూర్ విద్యార్థుల ప్రతిజ్ఞ**



**నారాయణపేట నవంబర్ 18(జనం సాక్షి):** మాదక ద్రవ్యాలను దరిచేరనియమని నారాయణపేట మండలం జాజపూర్ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడు తూ విద్యార్థులు ఎలాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడరాదని అలవాటు పడి నచో శరీరంలో ఊపిరితిత్తు లు గుండె మరి ఇతర భాగాలు ఆరోగ్యం పాడవుతుం దని అన్నారు. అనంతరం నారాయణపేట పేట్ రూరల్ ఎస్సై రాముడు మాట్లాడారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం హెచ్ భాను ప్రకాష్ నర్సింలు నరసింహ నిర్మల శిరీష శశిరేఖ ప్రతాప్ మాణిక్యప్ప మధుసూదన్ పాల్గొన్నారు.

**మాదకద్రవ్యాల పైన అవగాహన సదస్సు**

**వీపనగండ్ల, నవంబర్ 19 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విద్యార్థుల మోటివేటర్ కల్పన, ఇంచార్జి ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ మాట్లాడారు. కళాశాల సిబ్బంది విజయ్, ఆనంద్, రవీందర్, సృజన,గోపికృష్ణ, వంశీకృష్ణ పాల్గొన్నారు.

**మాదక ద్రవ్యాల నిర్మూలనకై విధ్యార్థులచే ప్రతిజ్ఞ**

**మల్దకల్ నవంబర్ 18 (జనంసాక్షి)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మాధకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించే దిశగా మాధక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ-2025 కార్యక్రమమును మండల కేంద్రంలోని జిల్లా








పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవాల నిరోధక ప్రతిజ్ఞ నిర్వహించారు. పాఠశాల సిబ్బంది,విధ్యార్థిని విధ్యార్థులు,మహిళ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**నషా ముక్త్ భారత్ లక్ష్యం కావాలి**

**- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**



**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 18(జనం సాక్షి):** ప్రతి ఒక్కరూ నషా ముక్తు భారత్ లక్ష్యం గా పని చేయాలని నారాయణపేట జిల్లా అదనపు. కలెక్టర్ సంచిత్ గాంగ్వార్ కోరారు. మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నారాయణపేట లోని ఎస్.ఆర్ గార్డెన్ లో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైన్ ఏ కలెక్టర్ ప్రణయ్ కుమార్ సమక్షంలో అధికా రులు, ఉద్యోగులు, విద్యార్థులు అందరూ కలసి మాదకద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అధికారులు యువకులు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిఎంహెచ్వో జయ చంద్ర మోహన్ డి.పి.ఆ ర్.ఓ.రషీద్ పలు విభాగాల ఉద్యోగులు టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**బాల్య వివాహలతో నష్టాలు : ఎస్ఐ**

**పాపన్నపేట, నవంబర్ 18 (జనంసాక్షి) :** మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం పాపన్నపేట జడ్పీ పాఠశాలలో మాదకద్రవ్యాల విషయాలపై వివరిస్తూ మత్తు పదార్థాలను అరికట్టాలని ఎస్ఐ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు,కౌమార దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికీ వివరించారు. ప్రధానోపాధ్యా యులు మహేశ్వర్, ఉపాధ్యాయులు అంజాగౌడ్,రియాజ్ పాల్గొన్నారు.





**మాదకద్రవ్యాల వినియోగాన్ని అణచివేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవాలి**

**- జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్**

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 18 (జనం సాక్షి)**

యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదక ద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో పూర్తిగా అణచివేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సూచించారు. ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల, వినియోగంపై అవగాహన, ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం 15 ఆగస్టు 2020 నుంచి నషాముక్త్ భారత్ అభియాన్‌ను దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందన్నారు. అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఏ ఓ భూపాల్ రెడ్డి,జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**డ్రగ్స్ కు దూరంగా దేశభక్తికి దగ్గరగా ఉండాలి**

**- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు**



**గద్వాల నడిగడ్డ,నవంబర్ 18 (జనం సాక్షి)**

మాదకద్రవ్యాల విముక్తి భారత దేశ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన నశా ముక్త్ భారత్ అభియాన్ ఐదేళ్ల పూర్తి సందర్భంగా జోగుళాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావుతో కలిసి,పోలీస్ అధికారులు,సిబ్బంది సామూహిక ప్రతిజ్ఞ చేశారు.

**డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి**





**తూప్రాన్ నవంబర్ 18( జనం సాక్షి):**

డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తూప్రా మున్సిపల్ కమిషనర్ గణేశ్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఎస్సై శివానందం పోలీస్ సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**యాంటీ డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ.**

**అల్లాదుర్గం నవంబర్ 18 (జనంసాక్షి)**

డ్రగ్స్ నిర్మూలకై నషా ముక్త్ భారత్ లో భాగంగా జూనియర్ కళాశాల విద్యార్థులతో , వివిధ శాఖల అధికారులు డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి ర్యాలీని ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య, సిడిపిఓ, హెల్త్ఆఫీసర్, అంగన్వాడీటీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.





# వయోవృద్ధుల సంక్షేమానికి కృషి

**- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాలన్నడిగడ్డ నవంబర్ 18 (జనం సాక్షి)** వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవానికి సంబంధించిన గోడ పత్రికలను మంగళవారం కలెక్టర్ చాంబర్లో సీనియర్ సిటిజన్ ఫోరం నేతలు, సంబంధిత శాఖ అధికారు లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19న గద్వాల ఐడిఓసి సమావేశ మందిరంలో వయో వృద్ధుల దినోత్సవంను ఘనంగా నిర్వహి స్తున్నట్లు చెప్పారు. జిల్లా సంక్షేమ అధికారిని సునంద,సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షులు మోహన్ రావు, ఎన్జీవో ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పిడిఎస్‌యు 3వ మహాసభలను జయప్రదం చేయండి

**నారాయణపేట నవంబర్ 18(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కోస్గి మండల కేంద్రంలో ఈ నెల 22,23 తేదీల్లో జరిగే పిడిఎస్‌యు నారాయణపేట జిల్లా 3వ మహ సభలను విజయవంతం చేయాలని పిడి ఎస్ యు నాయకులు కోరారు.అన్ని కళాశాలలో జిల్లా మహాసభలను అనేక మంది విద్యార్థులు పాల్గోని విజయవంతం చేయాలి అన్నారు. ఈ సందర్భంగా 3వ మహాసభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్య క్షులు గౌస్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా నాయకులు రాజు,గణేష్ నాయకులు మహిపాల్, మోహన్,రాకేష్ నాయకులు పాల్గొన్నారు.



# నిరంతర కృషితో కొనసాగిస్తే విజయం సాధించగలరు

**- జిల్లా ఉపాధి కల్పన అధికారిణి డా.యం. ప్రియాంక**

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 18 (జనం సాక్షి)**
విద్యార్థులు ప్రతి చిన్న ప్రయత్నాన్ని క్రమంగా, నిరంతర కృషితో కొనసాగిస్తే,విజయం సాధించగలరని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి డా.యం. ప్రియాంక అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం గద్వాల మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్ బాలుర,గద్వాల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి డా. యం. ప్రియాంక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె 10వ తరగతి విద్యార్థులకు భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకోవడం,సరైన విద్యా మార్గాలు ఎంచుకోవడం,ఉన్నత విద్యా అవకాశాలు మరియు వివిధ ఉద్యోగ అవకాశాల గురించి వివరణాత్మకంగా చెప్పారు.10వ తరగతి తర్వాత అందుబాటులో ఉన్న ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్,ఐటీఐ వంటి కోర్సులు,వాటి ద్వారా ఏ రంగాల్లో కెరీర్ సాధించవచ్చో, అవసరమైన సబ్జెక్టులు, విద్యా ప్రాధాన్యతలు, తదితర అంశాలను స్పష్టంగా వివరించారు. ప్రతీ గొప్ప ప్రయాణం ఒక చిన్న అడుగుతో ప్రారంభమవుతుందని తెలిపారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను, సమస్యలను తట్టుకోవడానికి స్థిరమైన ప్రయత్నం, నిరంతర ధైర్యం అవసరమని తెలిపారు. చిన్న అవకాశాలను కూడా గమనించి, వాటిని గొప్ప విజయానికి పునాదిగా మార్చడంలో





మీ ప్రయత్నం కీలకమని తెలిపారు. చదువులో ప్రతీ గంటను జ్ఞానాన్ని సేకరించడం కోసం వినియోగించండి,అలాగే పునశ్చరణ ద్వారా మీ మెదడును పదును పెట్టాలన్నారు.ఈ స్థిరమైన ప్రణాళికలు, నిరంతర ప్రయత్నాలు మీ లక్ష్యాలను చేరుకోవడానికి దోహదం చేస్తాయని తెలిపారు.అనంతరం మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు అందించబడే ఆహారాన్ని తనకు స్వయంగా పరీక్షించి,వంట,స్టోర్ రూమ్ పరిశీలించారు. వంటసిబ్బందికి, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించడానికి అవసరమైన మార్గదర్శకాలను తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇ డబ్ల్యూ ఆర్ సి- ఇ జి ఎం ఎం ట్రైనర్ మహేష్, పాఠశాల ప్రిన్సిపాల్ రేణుకదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పరిమితవేగంతో ప్రాణాలకు రక్షణ : జిల్లా ఎస్పీ

**సంగారెడ్డి టౌన్ నవంబర్ 18 (జనం సాక్షి)**
పొగ మంచులో ప్రయాణం ప్రమాదకరం.., యాక్సి డెంట్లు జరిగే అవకాశం కలదు. పరిమితవేగంతో ప్రాణాలకు ఎస్పీ జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. శీతాకాలం లో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి చేరి, పొగమంచు దట్టంగా కమ్ముకొని రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితులు ఏర్పడుతాయని, ఈ సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు. వాహనాల నుంచి వెలువడే పొగ కారణంగా మంచు మరింత దట్టంగా మారి, ఉదయం 8.00 గంటల వరకూ రోడ్డు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ఈ సమయాల్లో ప్రయాణం ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులు వరి ధాన్యం కుప్పలను రోడ్లపై ఆరబెట్టకూడదని



హెచ్చరించారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం ప్రమాదాలకు దారితీస్తుందని, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారని, దీనివల్ల ప్రమాదాలు జరిగితే సంబంధిత రైతులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. కావున రైతులు ధాన్యం కుప్పలను రహదారులపై పోవకుండా, కల్లాలను లేదా ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు.



# వరి కోత యంత్రంలో పడి వ్యక్తి మృతి పరామర్శించిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో నవంబర్ 18 జనం సాక్షి**
వనపర్తి మండలం అంకూర్ గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసరెడ్డి సోమవారం ప్రమాదవశాత్తు వరి కోత యంత్రంలో పడి మృతి చెందారు. మంగళవారం ఉదయం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మార్చురీ వద్ద కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెద్దమందడి మండలం బలిజపల్లి గ్రామ శివారులోని తన వ్యవసాయ పొలంలో సాగుచేసిన వరి పంటను కోస్తుండగా ట్రాక్టర్ పై కూర్చున్న శ్రీనివాస్ రెడ్డి కిందకు దిగే ప్రయత్నంలో ప్రమాదవశత్తుజారి వరి కోత యంత్రంలో పడి మృతి చెందినట్లు బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ప్రభుత్వ పరమైన ఆర్థిక సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ పరామర్శలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, నారాయణరెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లోజి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి

**వనపర్తి బ్యూరో నవంబర్18 జనంసాక్షి**
వనపర్తి పట్టణం కమలానగర్ కటిక వీధికి చెందిన జమాల్పూర్ ఎల్లోజి రావు,అనారోగ్య కారణంగా మృతి చెందారు.ఈ విషయం తెలుసుకొని మంగళవారం వారి నివాసానికి వెళ్లి పుల మాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.బీ అర్ యస్ పార్టీ నాయకులు జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, యూసఫ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పానగల్ మండల కేంద్రానికి చెందిన, ఆది బాలమ్మ, గతములో నిరంజన్ రెడ్డి కుటుంబంతో కలిసి పనిచేసి సన్నిహితంగా మెలిగారు.అదే గ్రామానికి చెందిన పుట్ట చంద్రు నేడు అనారోగ్య కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకొని, వారి స్వగృహానికి వెళ్లి భౌతికకాయానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీ అర్ ఏస్ పార్టీ మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, రామచంద్ర రావు, ధర్మారెడ్డి, రవికుమార్ రెడ్డి, నవీన్ సాక్షి రాములు బాలరాజు పాపన్న సుధాకర్, నాయకులు,కార్యకర్తలు తదితరులు మంత్రి వెంట ఉన్నారు.



## పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వాగ్వివాదం

**ఝరాసంగం,నవంబర్18(జనం సాక్షి):**
మండల పరిధిలోని చీలపల్లి తండా పంచాయతీ కార్యదర్శి ఈశ్వర్, ఆ తండాకు చెందిన ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుని మధ్య మంగళవారం వాగ్వివాదం చోటు చేసుకుంది. గ్రామస్థులు, బాధితుడు చెప్పిన వివరాలిలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన శ్రీరామ్, జగదీశ్వర్ అనే ఇద్దరు యువకులు ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల విషయంలో పంచాయతీ కార్యదర్శి పట్ల దురుసుగా వ్యవహరించినట్లు వారు తెలిపారు. ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,గ్రామస్థులు ఎంత నచ్చజెప్పిన వినకుండా వారు దుర్భాషాలడారన్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎంపిఓ,కొంత మంది పంచాయతీ కార్యదర్శులు పోలీస్ స్టేషన్ వెళ్ళి వారి పై పిర్యాదు చేసినట్టు తెలిసింది. పంచాయతీ కార్యదర్శి పట్ల అసభ్యకరంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని మండల పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు.

# ఆలయాల భూములు పరి రక్షించకపోతే ఉద్యమం ఉధృతం

**- బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ**

**నారాయణపేట నవంబర్ 18(జనం సాక్షి):**
మహబూబ్ నగర్ లోని అంబా భవానీ,హనుమాన్ ఆలయాల భూములు పరిరక్షించాలని లేకపోతే ఉద్యమం ఉధృతం చేస్తా మని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామా జీ,రాష్ట్ర భవసా క్షత్రియ సమాజ్ అధ్యక్షుడు ఉమేష్ జింతే స్పష్టం చేశారు.మంగళవారం శ్రీ అంబా భవాని, శ్రీ హనుమాన్ దేవాలయం రాయిచూర్ రోడ్డు సర్వే నెంబర్ 7, 8 మహబూబ్నగర్ లో రిలే నిరాహార దీక్షలు భవసార్ క్షత్రీయ సమాజం మహబూబ్నగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ శ్రీ అంబా భవాని, శ్రీ హనుమాన్ దేవాలయాల భూముల పరిరక్షణ కోసం గత 100 సంవత్సరాల నుండి బహుశా క్షత్రియ సమాజం వారు పోరాటం చేస్తున్నారనీ అన్నారు. ఇందులో భాగంగా భూములను పరిరక్షించాలం టూ ఎండోమెంట్ డిపార్ట్మెంట్, రెవెన్యూ అధికారులకు



ఎన్నిసార్లు విన్నపాలు అభ్యర్థనలు అప్లికేషన్లు పిటిషన్ ఇచ్చినా కూడా ఏమాత్రం స్పందించకుండా, భూకబ్జాదారులకు వత్తసు పాడే విధంగా ఆలయ ధర్మకర్తను మారుస్తామని నోటీస్ ఇవ్వడం జరిగినదని అన్నారు. ఈ దీక్షలకు సమాజ్ సభ్యులు,మక్తల్ భవసార్ క్షత్రీయ సమాజం సభ్యులు మక్తల్ సమాజ సభ్యులు మద్దూర్ మండల భవసార్ క్షత్రీయ సమాజ సభ్యులు ఇతర కుల సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మహబూబ్నగర్ భవసార్ క్షత్రీయ సమాజం మహబూబ్నగర్ వారు చేస్తున్న ధర్మ పోరాటానికి సంఘీభావం.తెలిపినారు ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ భవసార్ క్షత్రియ సమాజం తరఫున అధ్యక్షులు విశ్వనాథ్ భాండేకర్,ఆలయ ధర్మకర్త లక్ష్మీనారాయణ పతంగే, సీనియర్ సిటిజన్స్ రామచందర్ బాసూద్కర్ ,శశాంక్ రావు బాసుత్కర్ పాల్గొన్నారు.

# పెబ్బేరుకు 30 పడకల ఆసుపత్రి తెచ్చిన ఘనత రేవంత్ రెడ్డిదే

**- రైతులు అధైర్య పడవద్దు ప్రతి గింజ కొనుగోలు చేస్తాం - ఉమ్మడి మండలాల్లో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే**



**వనపర్తి బ్యూరో నవంబర్ 18 (జనంసాక్షి)**
వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలో ఇక్కడి ప్రజలకే కాకుండా చుట్టుపక్కనున్న వివిధ మండలాల ప్రజల చిరకాల కోరికైన 30 పడకల ఆసుపత్రి తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది,సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. గత పాలకులు ఈ ఆసుపత్రి విషయంలో ప్రజలను మోసం చేసిందే కాకుండా ఇప్పుడు తమ ప్రభుత్వం వస్తే 100 పడకల ఆసుపత్రి తెస్తామని మాజీ మంత్రి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేసే అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మంగళవారం ఎమ్మెల్యే పెబ్బేరు, శ్రీరంగాపూర్ ఉమ్మడి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మొదటగా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. శ్రీరంగాపూర్ మండలంలోని తాటిపాముల, కంబాలాపూర్, నాగరాల, శ్రీరంగాపూర్, నాగసానిపల్లి, శేరుపల్లి, జానంపేట, పెబ్బేరు మండలంలోని అయ్యవారిపల్లి, గుమ్మడం, గుమ్మడం తండా, బున్యాదిపూర్, పాతపల్లి, సూగూరు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. పాతపల్లిలో కొత్త గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించి, ఈర్లదిన్నె గ్రామంలో అయిదుగురు లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని ఆయా కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం పెబ్బేరు పట్టణంలోని పీహెచ్సీలో రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు గదుల ప్రారంభించారు. 30 పడకల ఆసుపత్రి నిర్మాన పనులను పరిశీలించారు. జర్నలిస్టు కాలనిలో వాటర్ పైపు లైన్ కు భూమిపూజ చేశారు. సూగూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో శ్రీరంగాపురం, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పెబ్బేరు పట్టణానికి ప్రధాన వనరు అయిన సంత విషయంలో గత నాయకులు చాలా గొళ్లు పెట్టారు.కోర్టులో కేసు నడుస్తున్నందున ఆ ఒక్కో చిక్కు ముడులను మెల్లగా విప్పేందుకు ప్రయత్నం చేస్తున్నాం. త్వరలోనే పూజారులకు స్పష్టమైన పరిష్కారం చూపి వేణు గోపాలస్వామికి చెందిన 30.19 ఎకరాలను తిరిగివచ్చేలా చర్యలు తీసుకుంటాం. 3 సంవత్సరాలుగా సంత నుంచి మున్సిపాలిటీకి వస్తున్న ఆదాయానికి గండి పడకుండా ఆ సంత పేరుమీద సదరు కాంట్రాక్టర్లు ఒక జాయింట్ అకౌంట్ తీసి వారం వారవ అందులో జమ చేసే విధంగా చూస్తున్నాం. కోర్టు కేసు ముగిసిపోతే ఆ డబ్బులన్నీ ప్రభుత్వానికి వస్తాయని చెప్పారు. ఇక వనపర్తి రోడ్డు విసరణ విషయమై ముందు ఇళ్లు కోల్ఓతున్న వారికి నష్టపరిహారం కింద కొందరికి డబుల్ బెడ్రూం ఇళ్లు, ప్లాట్లు ఇచ్చి శాశ్వత పరిష్కారం దిశగా ప్రయత్నిస్తున్నామని, ముగ్గురు బాధితులు ఇళ్లకు తొలగించేందుకు జాప్యం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులతో చెప్పి అవి త్వరగా తొలగించేలా చూస్తామని ఎమ్మెల్యే చెప్పారు.

## ఎర్రవల్లి సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి అండర్ -14 రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ క్రీడకు ఎంపిక



**గద్వాల నడిగడ్డ, నవంబర్18(జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల ఎర్రవల్లి మండల కేంద్రంలోని ఎర్రవల్లి సరస్వతి ఇంటర్నే షనల్ సీబీఎస్ఈ స్కూల్ విద్యార్థి అండర్ 14 రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ క్రీడకు ఎంపిక అవడం పట్ల పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ సుధీర్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇండోర్ స్టేడియంలో జరిగినటువంటి ఎస్ జీఎఫ్ఐ 64వ అండర్ 14 అండర్ 17 క్రీడల్లో సత్తా చాటిన సరస్వతి ఇంటర్నేష నల్ సిబిఎస్ఇ స్కూల్ విద్యార్థి బి. విష్ణువర్ధన్ 8వ తరగతి. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం కోసం జరిపినటువంటి క్రీడల్లో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందినటువ ంటి కొంతమంది క్రీడాకారులను ఎంపిక చేసుకొని వారి నైపుణ్యాన్ని వెలికి తీసే క్రమంలో ఉమ్మడి జిల్లా తరఫున ఎంపిక కావడం అన్నది చాలా అదృష్టంగా భావిస్తు న్నామని రాష్ట్రస్థాయిలో కూడా విజయంతో జిల్లాకు మంచి పేరును రాష్ట్రస్థాయిలో వినిపించేలా చేయాలని విద్యార్థిని అభినందిం చారు. ఇందుకోసం అధ్యాపక బృందం, పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు విష్ణువర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్, అనిల్, అరుణ్ కూడా శుభాకాంక్షలు తెలిపారు.

## ముగిసిన ఖో-ఖో క్రీడా పోటీలు



**నారాయణపేట నవంబర్ 18(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా స్థాయి క్రీడా పోటీలు పాఠశాలల సమాఖ్య ఖో -ఖో -అండర్ 17 బాలబాలికల ఖో -ఖో పోటీలు ఎంపికలు మంగళవారం జిల్లా కేంద్రములో లోని సింగారం రోడ్ దగ్గర గురుకుల పాఠశాల ఆవరణలో జరిగాయి. సిటిజన్స్ క్లైబ్ ఆవరణలో ముగిశాయి, జిల్లాలోని 13 మండలాల నుండి దాదాపు 280 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు రేపు నాగర్ కర్నూల్‌లో జరుగు ఉమ్మడి జిల్లా స్థాయి ఖో-ఖో పోటీలలో పాల్గొంటారు. ఈ ఖో -ఖో క్రీడా ద్వారా విద్యార్థులు స్పీడ్,షార్ప్ నెస్ పెరుగు తుందని డిఈఓ గోవిందరాజు తెలిపారు. అలాగే సి ఎంరేవంతరెడ్డి క్రీడాలను చాలా ముందుకు తీసులకెళ్లాడానికి అనేక రకాల కార్యక్రమాలు చేస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మెన్ సదశివారెడ్డి తెలిపారు. సాయంత్రం బహుమతి ప్రధానోత్సంలో నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు చేశారు. ఎస్‌జిఎఫ్ సెక్రటరి శ్రీనివాసరెడ్డి,మాజీ సెక్రటరీ నర్సిములు పి.డిలు అనంతసేన, కథలప్ప, సాయినాథ్, రవికుమార్, వెంకటేష్, రామకృష్ణారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ఈశ్వర్, రవికుమార్ నర్తింపహడ్డి రాజశేఖర్, పారిజాత, రూప, రాజేశ్వరి, పరంజ్యోతి, కృష్ణవేణి, సౌమ్య అత్తర్ పాషా,గణేష్, చక్రవర్తి పాల్గొన్నారు.

## జూలపల్లి అడవిలో మొక్కల పెంపకం

**- 70 ఎకరాలలో 30 రకాల మొక్కలు పెంపకం - పక్షులకు జంతువులకు ఆహారంగా పండ్ల మొక్కలు**



**మహమ్మదాబాద్ /గండీడ్,నవంబర్ 18 జనంసాక్షి :** మహమ్మదాబాద్ మండల పరిధిలోని జూలపల్లి అడవిలో ఫారెస్ట్ అధికారుల సమక్షంలో 70 ఎకరాల విస్తీర్ణంలో 30 రకాల చెట్ల మొక్కలను పెంచుతున్నామని మహమ్మదాబాద్ మండల ఫారెస్ట్ రేంజర్ అబ్దుల్ హాయ్ అన్నారు. మంగళవారం జుల్లపల్లి అడివిలో ఆయన పర్యటించారు. అక్కడ పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఇక్కడ పెరిగే మొక్కలను సంరక్షించాలని మొక్కలకు పాతులను సాయిల్ వర్క్ చేస్తున్నామని దీనివల్ల మొక్క ఏపుగా పెరిగి బలంగా తయారవుతుందని అన్నారు. ఈ అడవిలో పెరిగె 30.రకరకాల మొక్కల్లో పండ్ల చెట్లు కూడా నాటినామని ఈ మొక్కలు భారీ వృక్షాలుగా పెరిగి పండ్లు ఇస్తాయి ఈ పండ్లు అడవి జంతువులు తినడానికి ఉపయోగపడతా యని అన్నారు. ఈఅడవిలోకి అనుమతి లేకుండా ఎవరు ప్రవేశించి రాదు,ఈఅడవిలోకి పశువులను తీసుకురాదని ఎవరైనా అనుమతి లేకుండా ప్రవేశిస్తే అడవి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ రాఘవేందర్,బీట్ ఆఫీసర్ ఉదయ్, ఫారెస్ట్ వాచర్ పాల్గొన్నారు.





## రోడ్డు దాటుతున్న విద్యార్థినిని ఢీకొన్న ద్విచక్ర వాహనం

**తలకు తీవ్ర గాయాలు, తీవ్ర రక్తస్రావంతో హైదరాబాద్ కు రెఫర్ చేసిన వైద్యులు**

**నాగర్ కర్నూల్, నవంబర్ 18(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోని బస్టాండ్ కూడలిలో మంగళవారం సాయంత్రం రోడ్డు దాటుతున్న విద్యార్థినిని ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న చర్ల తిరుమలపురం గ్రామానికి చెందిన హేమలత(7) అనే ఏడు సంవత్సరాల బాలిక సాయంత్రం పాఠశాల వదిలిన తర్వాత ప్రధాన రహదారిపై రోడ్డు దాటుతున్న క్రమంలో ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టాడు. దీంతో బాలిక తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు అక్కడే ఉన్న ట్రాఫిక్ పోలీసులు ఆటో సహాయంతో జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. తలకు తీవ్ర గాయాలు కావడం రక్తస్రావం అవుతుండడంతో వైద్యులు హైదరాబాద్ కు మెరుగైన చికిత్స నిమిత్తం తీసుకువెళ్లాలని కుటుంబ సభ్యులకు సూచించగా 108 సహాయంతో హైదరాబాదుకు తరలించినట్లు సమాచారం.

## ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం

**- నాగురావు నామాజీ**



**నారాయణపేట నవంబర్ 18(జనం సాక్షి):**
కరాటే ఆత్మరక్షణలో ఎంతో అవసరం అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నారు. మంగళవారం షాకింగ్ కుంగ్ ఫు కరాటే కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో వైట్,ఎల్లో బెల్టులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగురావు విశాల్ ,శకిదాస్,రాజేష్,వేదాంత,రేవంత్,శివ శంకర్, మానశ్రీ, లోకేష్,విజయ లక్ష్మి లకు బెల్టులను ప్రదానం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజి,మాస్టర్లు నానక్ రామ్,కనక యాదవ్ పాల్గొన్నారు.

## పాఠశాల స్వాగత తోరణం ప్రారంభోత్సవం

**కృష్ణ, నవంబర్ 18 (జనం సాక్షి):** కృష్ణ మండలంలోని ముడుమాలలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు స్వాగత తోరణం మంగళ వారం ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ ఆధ్వర్యంలో దాత సుదర్శన్ రెడ్డి, వారి తండ్రి కీ శే బి నరసింహారెడ్డి మాజీ సర్పంచ్, జ్ఞాపకార్థం దీనిని ఏర్పాటు చేయించారు. దీనిని ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు, విద్యార్థులు,తల్లిదండ్రుల సమక్షంలో ప్రారంభించా రు.అనంతరం విద్యార్థులకు చాక్లెట్స్ పంపిణీ చేశారు.





## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మాగనూర్ నవంబర్ 18 (జనం సాక్షి) :** మాగనూర్ మండలం కొత్తపల్లి, తాళంకిరి గ్రామాలకు చెందిన ఇద్దరికీ మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అద్యక్షుడు ఆనంద్ గౌడ్ సి ఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. తాళం కేరికి చెందిన రాఘవేందర్ కు60వేల, కొత్తపల్లి గ్రామానికి చెందిన నవీన్ కుమార్ 37,500 రూపాయలు మంజుర్ అయ్యయని తెలిపారు. సీనియర్ నాయకులు శివరాం రెడ్డి మాజి సర్పంచ్ నరసింహులు, శంకర్, మారెప్ప, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## చైర్ పర్సన్‌కు శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్



**జడ్చర్ల, జనవరి 18 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ గా కోనేటి పుష్పలత పదవీ బాధ్యతలు చేపట్టి ఒక ఒక సంవత్సరం పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ లక్ష్మారెడ్డి స్థానిక కౌన్సిలర్లతో కలిసి చైర్ పర్సన్ తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పుష్పలత మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తోపాటు, కౌన్సిలర్లకు భోజన విరామ సమయంలో విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లత, చైతన్య, జ్యోతి, రమేష్, రహీం, చైతన్య చౌహన్, సతీష్, నందకిషోర్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, నాయకులు రామ్మోహన్, వెంకటయ్య, భాస్కర్, కృష్ణయ్య, ఆనంద్, కోనేటి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.


## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**వీపనగండ్ల నవంబర్ 18 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండలం రంగవరం గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ నాయకులు బిచ్చన్న సాగర్ పంచాయతీ కార్యదర్శి జీవిత భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బిచ్చన్న సాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కృషితో రంగవర గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించారు అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు రంగవరం గ్రామంలో కురుమయ్య, నాగేశ్వర్ లకు ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు రఘువర్ధనరెడ్డి, కొట్టం నర్సింహారెడ్డి, కురుమయ్య యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాజశేఖర్,శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన మండల బిజెపి నాయకులు

**చారకొండ, నవంబర్ 18 (జనంసాక్షి) :** చారకొండ మండలం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై వీరబాబు ను బిజెపి మండల నాయకులు మంగళ వారం కలిసి పూలమాల వేసి శాలువాతో సన్మానం చేసినారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు చెలమోని కృష్ణ. మండల ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు లను స్వీకరిస్తూ సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా సహకరించాలని కోరారు. సన్మానించిన వారిలో ప్రధాన కార్యదర్శి హరిబాబు, ఉపాధ్యక్షులు కామోజీ శ్రీకాంత్,శ్రీను యాదవ్, నారాయణ్ చంద్రారెడ్డి,ఇర్లపల్లి పెద్దిరాజు, నరేష్ యాదవ్, లింగస్వామి, మల్లేష్ యాదవ్, పబ్బు రఘు,వెంకట్, సత్తిరెడ్డి, శరత్, మోహన్,రాములు,శ్రీశైలం, యువకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**శ్రీరంగాపూర్ నవంబర్ 18 జనం సాక్షి :** శ్రీరంగాపూర్ మండలాల్లో పరిధిలోని గ్రామాలలో తాటిపాముల కంబాలాపూర్ నాగరాల శ్రీరంగాపూర్ నాగసానిపల్లి ఐకెపి పిఏఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల వడ్లు కాంటా చేసేటప్పుడు ఎలాంటి తప్పులు లేకుండా తూకాన్ని రైతుకు నష్టం జరగకుండా చేయాలని అలాగే వడ్లను చెత్తాచెదారం లేకుండా తూర్పు పట్టి తీసుకురావాలని అప్పుడు రైతులకు తూకంలో ఎలాంటి తరుగు లేకుండా చూడాలని ఎమ్మెల్యే తుడి మెగారెడ్డి తెలియజేశారు. చివరి ఓడ్ల ధాన్యం పూర్తి అయిందా వరకు కొన్ని కొనుగోలు చేసి సకాలంలో అందరికీ డబ్బులు అందే విధంగా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదని రెడ్డి, పిఏసిఎస్ జగన్నాథం నాయుడు, పెబ్బేరు పిఏసిఎస్ ప్రెసిడెంట్



కోదండరామిరెడ్డి, శ్రీరంగాపూర్ మండల నాయకులు శ్రీహరి రాజు, ఎం వెంకటస్వామి, చీర్ల నాగరాజు, ఆనంద్ సాగర్, బోయకొండయ్య, కృష్ణయ్య, ఎం రాముడు ఈశ్వర్, అశోక్,ప్రతాప్ రెడ్డి, తదితరులు ఈ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో జీవన్ముక్త పాండురంగడి రథోత్సవం

**- పాండురంగడిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్**



**మునిపల్లి, నవంబర్ 18( జనం సాక్షి)** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని అంతారం గ్రామంలో ఈనెల 14 నుంచి ప్రారంభమైన జీవన్ముక్త పాండురంగడి ఉత్సవాలు నేటి రథోత్సవంతో ముగిశాయి. మంగళవారం సాయంత్రం నిర్వహించిన రథోత్సవానికి మునిపల్లి మండల ప్రజలే కాకుండా చుట్టుపక్కల మండలాల ప్రజలు, కర్ణాటక మహారాష్ట్ర భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై రథోత్సవంలో పాల్గొన్నారు. పీఠాధిపతి జ్ఞానేశ్వర్ బాలరాజ్ మహారాజ్ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు హాజరైన భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రథోత్సవానికి ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ హాజరై పాండురంగనికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జ్ఞానేశ్వర్ బాల్ రాజ్ మహారాజ్ చంటి క్రాంతి కిరణ్ కు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైతర మీనాక్షి , మాజీ ఎంపీపీ శైలజ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్, అంతారం మాజీ సర్పంచ్ లు ఎడ్ల శంకర్ , సిద్ధన్న , మునిపల్లి సర్పంచ్ రమేష్, మండల సీనియర్ నాయకులు బండారి పాండు చాట్ల రామకృష్ణ, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న మల్దకల్ కేజీబీవీ విద్యార్థుల నృత్య ప్రదర్శన

**మల్దకల్ నవంబర్18(జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాల 2025-2026 స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బాల భవన్లో నిర్వహించిన యువ కళాకారుల ఎంపికలో భాగంగా మంగళవారం మల్దకల్ కేజీబీవీ పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పాఠశాల పియిటి,నృత్య కళాకారిణి రాజేశ్వరి పర్యవేక్షణలో విద్యార్థినులు రేణుక ఎల్లమ్మ పాటకు నృత్యం చేస్తూఅబ్బుర పరుస్తూ ఆకట్టుకునుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ బి.నర్సింగ్ రావు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు కూడా స్వామి వివేకానంద అడుగుజాడలో నడుస్తూ ఆయన ఆలోచన విధానం ప్రకారంగా నడుచుకొని, కష్టపడి చదువుకొని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణీతలుగా ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, అరుణతార తదితరులు పాల్గొన్నారు.

## కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కమిటీ ఎన్నిక

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 18 :** కురుమ యువ చైతన్య సమితి నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక ఉప్పల్ పోచమ్మ దేవాలయంలో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో అన్ని జిల్లాల నాయకులు కలిసి నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. కుండె వెంకటేష్ కురుమ ను రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా గొరిగె నర్సింహా కురుమ, గౌరవ సలహాదారులుగా కౌడే పోచయ్య కురుమ, గౌరవ న్యాయ సలహాదారులుగా నోముల ప్రసన్న కుమార్, కురుమ ఆధ్వర్యంలో నూతన రాష్ట్ర కమిటీని నియమించారు. ప్రతి 2 ఏళ్లకు ఏ విధంగా ఎన్నిక జరుగుతుందో ఈ సారి కూడా పెద్దల ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారం చేసినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొల్లు రమేష్ కురుమ, కొత్తూరి చంద్రమౌళి కురుమ, మీస సత్యనారాయణ కురుమ, ఎల్లమ్మల కృష్ణ రాజు కురుమ, ప్రధాన కార్యదర్శిగా గౌడ రాజ్ కుమార్ కురుమ, కార్యనిర్వాహక అధ్యక్షులుగా కానుగంటి వెంకటేష్ కురుమ, కోశాధికారిగా రావుల ఐలయ్య కురుమ,



రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నిక అనంతరం కేవైసీఎస్ భవిష్యత్తులో కులం కోసం పని చేస్తుందని, తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తప్పకుండ కేవైసీఎస్ నిలబడుతుందని రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు.

## ఎస్.ఆర్.విద్యానికేతన్‌లో భరోసా అవగాహన

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 18 (జనం సాక్షి)** జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశానుసారం లైంగిక దోపిడీ, దుర్వినియోగం, హింస నివారణ,అలాగే బాధితుల పునరావాసం, స్వస్థత కోసం జోగులాంబ గద్వాల జిల్లా భరోసా కేంద్రం ఆధ్వర్యంలో ఎస్.ఆర్. విద్యా నికేతన్ లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పోక్సో చట్టం,అందులోని శిక్షలు, భరోసా కేంద్రం అందించే సేవలు,మొబైల్ ఫోన్ దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు,అలాగే యుక్తవయసులో వచ్చే ఆకర్షణలపై జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సురక్షిత వాతావరణం, తమనుతాము రక్షించుకోవడం, హింసను వెంటనే తెలియజేయాలనే చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్, భరోసా సెంటర్ ఎస్సై తారక,కోఆర్డినేటర్ శివాని,సపోర్ట్ పర్సన్ స్రవంతి,స్కూల్ డైరెక్టర్ రాముడు,వైస్ ప్రిన్సిపాల్ సుచరిత, విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడు జహీరాబాద్ డిపోలో డయల్ యువర్ డిఎం కార్యక్రమం



**జహీరాబాద్ టౌన్, నవంబర్ 18 (జనం సాక్షి) :** జహీరాబాద్ ఆర్టిసి డిపో పరిధిలో ఈ నెల 19 బుధవారం డయల్ యువర్ ఆర్టీసీ డిఎం నిర్వహించ నున్నట్లు డిపో మేనేజర్ టి. స్వామి తెలిపారు. ఆర్టీసీకి సంబంధించిన సందేహాలు, సలహాలు, సూచనల కోసం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు 9959226269 నెంబర్ కు తెలియజేయాలి అన్నారు.

## ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ వార్షికోత్సవం



**అల్లాదుర్గం నవంబర్ 18 (జనంసాక్షి)** మండల కేంద్రమైన అల్లాదుర్గంలో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు బసన్న గారి బలరాం ఆధ్వర్యంలో పండితులు ప్రవీణ్ శర్మ పర్యవేక్షణలో స్వామివారికి విశేష , ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి సన్నిధిలో ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## ఎల్వోసి అందజేత



**శివ్వంపేట నవంబర్ 18 జనంసాక్షి:** శివ్వంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన గున్నాల రమ్యశ్రీ కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇటీవల ఎల్వోసీ మంజూరు జరిగింది. ఈ ఎల్వసిని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో, చింతల కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం 2,50,000, రెండు లక్షల యాబై వేల రూపాయలు ఎల్వోసీ నీ బాధితురాలికి అందచేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఇది పేదవారి ప్రభుత్వమని, నిరంతరం పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకు 18 గంటలు కష్టపడుతున్నారని ఆయన సారథ్యంలో తెలంగాణ దేశంలోనే అగ్రభాగాన నిలుస్తుందని ఆయన వివరిం చారు. వెల్దుర్తి మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి, చింతల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీకేఆర్ యువజన సంఘం సభ్యులు విక్కీ ఉన్నారు.

## నేటి నుండి పత్తి కొనుగోళ్లు

**- మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి**



**మునిపల్లి నవంబర్ 18 (జనంసాక్షి):** ఈ నెల 19 బుధవారం నుండి పత్తి కొనుగోళ్లు ప్రారంభమవుతున్నట్లు రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మునిపల్లి లో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... సంగారెడ్డి జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యం ఈ నెల 19నుండి నుండి పత్తి జిన్నింగ్ మిల్లుల వద్ద సిసిఐ పత్తి కొనుగోళ్లు జరుపుతామని తెలిపినట్లు చెప్పారు. రైతులు ఎవరైనా సిసిఐ కి పత్తి అమ్ముకోవాలంటే వెంటనే స్లాట్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 17, 18 తేదీల్లో ఇదివరకే స్లాట్ బుక్ చేసుకుని ఉంటే, తిరిగి మళ్లీ స్లాట్ బుక్ చేసుకోవాలని ఆయన అన్నారు. ఆందోల్ నియోజకవర్గం లోని రైతులు ఎప్పటి లాగానే స్లాట్ బుక్ చేసుకొని సిసిఐ కేంద్రాలకు పత్తి తరలించాలని సూచించారు.

## యువకుడి శవం లభ్యం

**మెదక్, నవంబర్ 18 (జనం సాక్షి):** మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ నుండి ఏడుపాయలకు వెళ్లే దారిలో హెలిపాడ్ సమీపంలో ఆదివారం సాయంత్రం మంజీరా నదిలో గల్లంతైన యువకుడి మృతదేహాన్ని మంగళవారం ఎన్డి ఆర్ ఎఫ్ బృందం సభ్యులు గుర్తించారు. హైదరాబాద్ లోనికి కోట్పల్లి హైదరా బాద్ లోనికి కూకట్పల్లి ప్రాంతంలో నివసిస్తూ తాపీ మేస్త్రి గా పనిచేసే కోటేశ్వరరావు తన స్నేహితులతో కలిసి ఆదివారం ఏడుపాయలకు వచ్చాడు. మంజీరా నదిలో స్నానానికి వెళ్లి నీటి ప్రవాహంలో కోటేశ్వరావు కొట్టుకపో వడంతో అప్పటినుండి పోలీసులు పోలీసులు జాలర్లు గాలించినప్పటికీ కోటేశ్వరరావు జాడ దొరకలేదు. సోమవారం మంగళవారం ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం సభ్యులు గాలించగా మంగళవారం నీటి మంజీరా నీటి ప్రవాహం తగ్గడంతో బండ రాళ్ల మధ్యలో కోటేశ్వరరావు మృతదేహం లభించింది. మృతుని భార్య రోహిణి ఫిర్యాదు



మేరకు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మొయినుద్దీన్ మెదక్ రూరల్ సీఐ జార్జ్ లో కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## బాలికల భద్రతపై భరోసా అవగాహన సదస్సు

**- అదనపు ఎస్పీ ఎస్ మహేందర్**





**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 18 (జనం సాక్షి):** మెదక్ టౌన్‌లోని బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భరోసా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమానికి మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. భరోసా సిబ్బంది బాలికల పై లైంగిక దోపిడి, దుర్వినియోగం, హింస నివారణపై అవగాహన కార్యక్రమంను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యక్తిగత భద్రత, సురక్షిత ప్రవర్తనా పద్ధతులు, ప్రమాద సంకేతాలను గుర్తించడం, సహాయం కోసం ఎప్పుడు ఎలా సంప్రదించాలి వంటి అంశాలపై మార్గదర్శకత్వం అందించారు. ఈ సందర్బంగా మెదక్ భరోసా కోఆర్డినేటర్ సౌమ్య విద్యార్థులకు పోక్సో చట్టాల పై అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశాలను ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్, సిడబ్ల్యుసి మెంబెర్ ఉప్పలయ్య, ఎల్‌సిపివో బాలనర్సిములు, ఇంచార్జ్ డీఈవో విజయ, స్కూల్ ప్రిన్సిపాల్ రాధారాణి, భరోసా టీం పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన

**నాగల్గిద్ద నవంబర్ 18 (జనం సాక్షి) :** నారాయణఖేడ్ లోని ఈతక్షలా పాఠశాలలో మంగళవారం నిర్వహించిన 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమానికి జహీరా బాద్ ఎంపీ సురేష్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు సందర్శించారు. మూడు రోజులపాటు నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శనలో నారాయణఖేడ్ నియోజకవర్గంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి రోజు విద్యార్థులు ప్రదర్శించిన ఎక్స్ బిట్లు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## మల్లికార్జున స్వామి దేవాలయంలో రాజ్యశ్యామల దేవి హెూమం

**అమీన్పూర్, నవంబర్ 18 (జనం సాక్షి)** అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మంగళవారం శ్రీ రాజ్యశ్యామల దేవి హెూమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య హెూమం ఘనంగా కొనసాగింది. ఆలయ ప్రాంగణంలో అమ్మవారి చిత్రాన్ని ముగ్గుతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాటా సుధ శ్రీనివాస్ గౌడ్, ఆలయ చైర్మన్ సుధాకర్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశిధర్ గుప్తా, మల్లికార్జున్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, శశిధర్ రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, “కార్తీక మాసం సందర్భంగా రాజ్యశ్యామల దేవి హెూమం నిర్వహించడం పుణ్యకరమైన కార్యమన్నారు. కమిటీ సభ్యులు మరియు భక్తుల సహకారంతో హెూమాన్ని విజయవంతంగా నిర్వహించగలిగాం” అని తెలిపారు. మంగళవారం రోజు మాస శివరాత్రి ఉండటంతో ఈ హెూమానికి మరింత ప్రాధాన్యం చేకూరిందన్నారు.





## కాంగ్రెస్ నేతల ప్రోద్భలంతోనే బీఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు

**తప్పుడు కేసులు ఉపసంహరించుకోకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తాం**

**డీజీపీని కలిసిన బిఆర్ఎస్ నాయకులు**

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 18 (జనం సాక్షి):** మెదక్ పట్టణ పార్టీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు పైన పెట్టిన ఎస్సీ ఎస్టీ కేసును వెంటనే తొలగించాలని ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, చింతా ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, బీఆర్ఎస్ నేత కంఠా రెడ్డి తిరుపతి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ డిమాండ్ చేశారు. మెదక్ బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్, మాజీ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులుపై పెట్టిన ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ తప్పుడు కేసుపై సమగ్ర దర్యాప్తు జరపాలని డీజీపీ శివధర్ రెడ్డిని మంగళవారం కలిసి విజ్ఞప్తి చేశారు. మామిళ్ళ ఆంజనేయులు పైన పెట్టిన తప్పుడు ఎస్సీ ఎస్టీ కేసు విచారణ జరిపి తొలగించాలని డిజిపిని కోరారు. అదేవిధంగా ప్రతిపక్ష నాయకులు పెట్టిన కేసుల పైన చర్యలు తీసుకోవాలని డిజిపి ని విజ్ఞప్తి చేశారు. మెదక్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, వంజరి జయరాజ్, భీమరి కిషోర్ తదితరులు ఉన్నారు.